రు. 20/-

# చైతన్యం

సంకల్ప బలం

జూలై 2026

సామాజిక విలువల మాసపత్రిక



## 96 వ జయంతి సందర్భంగా
## స్మృత్యంజలి


పూరి జగన్నాథుని రథయాత్ర


FIFA WORLD CUP 2026
KICK-OFF
MEXICO VS. SOUTH AFRICA
Join us:
JUNE 11TH 2:00 PM- 5:30 PM
COMMONS SPORTS ZONE
SASI
LHFA
ప్రారంభమైన వరల్డ్కప్ ఫుట్బాల్




చైతన్యం
సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

జూలై 2026

సంపుటి -15 సంచిక - 10



వ్యవస్థాపక సంపాదకురాలు
**తీగవరపు శాంతి**


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| వార్తా విశేషాలు | 6 |
| మంగళంపల్లి బాలమురళీకృష్ణ | 27 |
| షరతులు వర్తిస్తాయి | 28 |
| కాశి మజిలీ కథలు | 30 |
| స్వీయ అవగాహన నుండి...... | 34 |
| తూర్పు గోదావరి జిల్లా | 39 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 40 |
| శ్రీ ఆంజనేయం | 45 |
| జర్నలిస్ట్ ఫోరం | 48 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

తెలంగాణ వార్తలు :

పేదవాడి ఆత్మ గౌరవమైన సొంత ఇంటి కల --- పొంగులేటి

గాంధీ భవన్ లో ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో హైదరాబాద్ వంటి నగరంలో సొంత ఇల్లు కలగానే ఉండేది. అప్పట్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అంటూ మాయమాటలు చెప్పి మోసం చేశారు. హైదరాబాద్ లో ఎకరం రూ 200 ల కోట్లు ఉన్నా, మేం 7.5 లక్షల ఇళ్లకు మంజూరు చేశాం. ప్రజల సొంత ఇంటి కల నెరవేరుస్తున్నాం. నగర ప్రజలు ఇళ్ల కోసం 'మీ సేవలో' అప్లై చేసుకోవాలి అని పొంగులేటి తెలిపారు.

ప్రజల్లో చైతన్యం నింపుతున్న ఇన్ స్పెక్టర్ - అవగాహనే లక్ష్యం - ఖాకీ గళం'

అవగాహనే లక్ష్యంగా పాటతో ప్రజల్లో మార్పు తీసుకు రావచ్చని నిరూపిస్తున్నారు. ఖాకీ దుస్తులు చూడగానే చేతిలో లాఠీ, కఠినమైన మాటలే అందరికీ గుర్తుకు వస్తాయి. కానీ ఇలా సమాజానికి అవసరమైన ప్రతి అంశాన్ని పాటల ద్వారా జనాల్లోకి తీసుకు వెడుతున్నారు హైదరాబాద్ లోని రాంగోపాల్ పేట ఇన్ స్పెక్టర్ సురేశ్. 40-50 సంవత్సరాల వయస్సులో ఉన్న వారి నుంచి రాబోయే తరాలు ఏమై పోతాయో అనే ఆందోళన చాలా ఎక్కువ-గా ఉంటోంది. తాము కన్నా పిల్లల దారి ఎటు మళ్లిస్తారా? అనే విషయంలో ప్రతి వారిలో ఆందోళన ఉంటోంది. ఈ తరం వారు వారికి తోచింది చెయ్యడం లేదా స్నేహితులు ఏమి చెప్తే అది ఆదర్శంగా ఉంటున్నారు. మంచి చెడులు వారికి తోచవు.తల్లిదండ్రులు, పెద్దలు, గురువులు చెబితే ఎందుకు వినాలి? అనేదే వారి వితండ వాదన. మా తరం మీకంటే తెలివైన వారమని అహంభావం కూడా ఎక్కువగా ఉంటోంది. పుస్తకాల్లోనో, సెలఫోనుల్లోనో ఉన్నవే వారికి పనికొచ్చే విషయాలు. జీవితం వేరు, కెరీర్ వేరు, అనేది ఈ తరం వారికి అర్థం కావడం లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం లాగా, జీవితం చేయి జారి పోయాక, హత్యలు, ఆత్మహత్యలు చేసుకుం-టున్నారు. వీటినన్నిటిని దృష్టిలో పెట్టుకుని, సమాజం ఏమైపోతుందో? ముందు తరం వారి భవిష్యత్తు ఏమైపో-తుందో అనే ఆందోళన ఉన్నవారు - ప్రజల్లో భక్తి భావన పెంచుతూ ప్రవచనాల ద్వారా, రచనల ద్వారా, పాటల ద్వారా, సినిమాల ద్వారా ఇలా రకరకాలుగా ప్రజలను సన్మార్గంలో నడిపించడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇక కుటుంబ వ్యవస్థ అయితే అత్యంత బాధాకరంగా ఉంటోంది. కొందరు ప్రేమ వివాహాలు చేసుకుంటుం-టే, మరికొందరు తల్లిదండ్రుల మాట కాదన లేక చేసుకుంటున్నారు. కొందరు ఆస్తి చూసి, మరికొందరు అందం చూసి, కొందరు చదువు చూసి, మరి కొందరు ఆకర్షణకు లోనై. ఇలా రకరకాలుగా వివాహాలు చేసుకుంటున్నా-రు. పిల్లలు సంతోషంగా ఉంటే చాలని, చాలామంది తల్లిదండ్రులు పిల్లలను కాదన లేక వారి స్థోమతకు మించి ఖర్చు చేసి పెళ్లిళ్లు చేస్తున్నారు. వీరి పెళ్లిళ్లు సవ్యంగా అయ్యే వరకూ ఒక ఆందోళన, అయ్యాక ఎన్నాళ్ళు కాపురం చేస్తారో తెలియదు. ఒక వేళ కాపురం చేస్తున్నా, వీరిద్దరూ కలిసి మెలిసి, సంతోషంగా జీవితాన్ని గడుపుతున్నారా? అంటే అదీ ప్రశ్నార్థకమే! కడుపులో ఒక కాయ కాస్తే, వాళ్ళే సద్దుకుంటారు అనే వారు పూర్వం. ఇప్పుడు పిల్లలు పుట్టినా? ఆ గ్యారెంటీ లేదు. కొందరు పిల్లలు పుట్టిన కొద్ది రోజులకే విడిపోతే, మరి కొందరు, పిల్లలు పెద్ద వాళ్ళు అయ్యాక, వారు అటు కాలేజీకి వెళ్ళగానే, ఈ తల్లి దండ్రులు విడాకులు తీసుకోవడం ఎక్కువై పోయింది.

వివాహం జరిగిందీ అంటే వారిని దేముడు విడదియ్యాలి కానీ, ఏ జంటా విడాకులు అన్న ఆలోచన కూడా వచ్చేది కాదు. ఎటువంటి కష్టాలు ఉన్నా కుటుంబం అంతా కలిసి ఎదుర్కొనే వారు. ప్రస్తుత కాలంలో ఎప్పుడు ఎవరి జీవితం ఎలా ఉంటుందో మిలియన్ డాలర్ ప్రశ్న. పెళ్లిళ్లు చేసుకున్నా ఎటువంటి ప్రేమాకర్షణలు, సంబంధ బాంధవ్యాలు లేకుండానే, జీవితాన్ని గడిపేస్తున్నారు. భార్యా భర్తలు ఉద్యోగాలు చేసుకుని సంపాదనకు ప్రాము-ఖ్యతను ఇస్తున్నారు కానీ, భార్యాభర్తల మధుర జీవితానికి విలువనివ్వడం లేదు. కుటుంబ బంధాలు ఉండడం లేదు. అంతే కాదు, అన్యోన్యంగా లేని తల్లిదండ్రులను ప్రత్యక్షంగా చూస్తున్న పిల్లలు, వివాహం చేసుకుందుకు, పిల్లలని కనడానికి ముందుకు రావడం లేదు. ఆనందంగా, నవ్వుతూ, తుళ్ళుతూ ఉండే కుటుంబాలు కరువై-పోతున్నాయి అనడం ఆశ్చర్యం కాదేమో! చివరికి ఎలా అయిపోతోందంటే ఆనందంగా, కలిసి మెలిసి ఉండే కుటుంబాలను వీడియో తీసుకుని దాచుకుని చూసుకునే పరిస్థితి ఏర్పడుతోందా? అన్నంత భయంకరంగా ఉంటోంది.

ఇంత దారుణంగా ఉంటున్న కుటుంబ వ్యవస్థ గురించి, ఇటు ప్రజలు, ప్రభుత్వాలు కూడా ఆలోచించి, సమాజాన్ని సరైన మార్గంలో పెట్టకపోతే కుటుంబాలు విచ్చిన్నమైపోయి, భారత దేశ పట్టుకొమ్మలైన కుటుంబ వ్యవస్థ కూలిపోయి, ప్రమాదంలో పడుతోంది. ప్రభుత్వం స్కూల్స్ లో కాలేజీల్లో కూడా కుటుంబంలో ఉండే సంబంధ బాంధవ్యాలకు ప్రాధాన్యతనిచ్చే విషయాలను కూడా పిల్లలకు బోధించ వలసిన అవసరం ఏర్పడుతోంది. అలాగే బంధుత్వాలు, మన ఆచార వ్యవహారాలూ, మోరల్ క్లాసులు, క్రాఫ్ట్ క్లాసులు, సంగీతం, సంస్కృతి వీటన్నిటికీ సంబంధించిన అనేక ముఖ్యమైన క్లాసులు నిర్వహించి, ప్రస్తుత తరానికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనకు సైన్స్, లెక్కలు, కంప్యూటర్ లాంటి పాఠ్యాంశాలు వారి జీవనాధారానికి ఎంత ముఖ్యమో, జీవితం ఆనందంగా గడపడానికి, ఇటువంటివి అత్యంత ముఖ్యమైనవి అని చెప్పక తప్పదు. అతి ముఖ్యమైన సూచనలు ఈ తరానికి అందివ్వవలసిన బాధ్యత ప్రజలపైన, ప్రభుత్వం పైన కూడా ఉంది అనడం నిర్వివాదాంశం .

**ఆంధ్ర ప్రదేశ్ వార్తలు :**

**తల్లికి వందనం పథకానికి ఆర్థిక శాఖ నుంచే నిధులు - దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రన్**

'తల్లికి వందనం' పథకంలో అర్హులైన బ్రాహ్మణ విద్యార్థుల కోసం విడుదల చేసినవి ... మొత్తం ఆర్థిక శాఖ ద్వారా మంజూరైన సాధారణ బడ్జెట్ నిధులే. ఇందులో ఒక్క రూపాయి కూడా దేవాదాయ శాఖ నిధులు, ఆలయ కానుకల నుంచి మళ్లించలేదు అని ఆ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ తెలిపారు. దీనిపై కొందరు ప్రచారం చేస్తున్న దానిలో ఎలాంటి వాస్తవము లేదన్నారు. దేవాదాయ శాఖ ద్వారా రూటింగ్ అవుతాయి తప్ప, ఆలయ నిధులేవీ ఉపయోగించలేదన్నారు.

**జాతీయ వార్తలు :** **గత 10 ఏళ్లలో 152 పరీక్ష పేపర్లు లీక్ -- రాహుల్ గాంధీ**

దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రశ్నా పత్రాల లీకేజీ వంటి ఘటనలతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. దేశ వ్యాప్తంగా నీట్ అవకతవకలపై ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. గత 10 ఏళ్లలో 152 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ ఆరోపించారు. విద్యార్థులు ఎంత బాధ పడుతున్నా ఈ ప్రభుత్వం లెక్క చేయడంలేదని, విద్యార్థులంటే ఈ దేశ భవిష్యత్తు అని, మనకు శత్రువులు కారు అని కేంద్రం గుర్తుంచుకోవాలి అని మండి పడ్డారు.

**అంతర్జాతీయ వార్తలు :** **జనరిక్ ఔషధాలపై 200% టారిఫ్ -- ట్రంప్ కీలక ప్రకటన**

ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి అమెరికాలో దిగుమతి అయ్యే అన్ని జనరిక్ ఔషధాలపై రెండేళ్ల పాటు సున్నా శాతం టారిఫ్ విధించనున్నట్లు తెలిపారు. మూడో ఏడాది 100 శాతం సుంకాలు విధించనున్నట్లు పేర్కొన్నారు. నాలుగో ఏడాది నుంచి ఈ సుంకాలు 200 శాతానికి చేరనున్నట్లు తెలిపారు. ఔషధాలను దేశీ యంగానే ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ వెల్లడించారు.

నాలుగో ఏడాది నుంచి ఈ సుంకాలు 200 శాతానికి చేరనున్నట్లు తెలిపారు. ఔషధాలను దేశీ యంగానే ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ వెల్లడించారు.

దేశ భవిష్యత్తును దూర దృష్టితో ఆలోచించి మన బడ్జెట్ ఉండాలి. ప్రజల సొమ్మును వినియోగించే టప్పుడు అత్యంత జాగరూకతతో , దేశాన్ని అప్పుల్లో ముంచకుండా , రాజకీయ నాయకులు తాము సొంత ఖర్చులకు వాడుకోకుండా , ప్రజలను సోమరిపోతులుగా చేయకుండా, ప్రతివారు కష్టపడి సంపాదించాలనే ఆలోచన వాళ్ళల్లో ఏర్పడే విధంగా ప్రభుత్వ పథకాలు రూపొంచాలి. పరాయి సొమ్ము ఉచితంగా వాడుకోకూడదు అనే భావనతో ప్రతి ఒక్కరు ఉంటేనే దేశం బావుంటుంది. ప్రజలు బావుంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు.



సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# వార్తా విశేషాలు

## రాఖీగఢీ మానవ అవశేషాలపై అధునాతన పరిశోధనలు

**ఆంత్రోపోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా'కు అప్పగించిన ఏఎస్ఐ సింధు-సారస్వత నాగరికత కాలం నాటి ప్రజల జీవన విధానం, పూర్వీకులు, వలసల సరళిని వెలికితీసేందుకు పురావస్తు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాఖీగఢీ తవ్వకాలలో లభ్యమైన చారిత్రక మానవ అవశేషాలను అధునాతన శాస్త్రీయ అధ్యయనం కోసం భారత పురావస్తు శాఖ (ASI).. ఆంత్రోపోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు బదిలీ చేసింది.**

న్యూఢిల్లీ: భారతదేశ ప్రాచీన చరిత్రకు సంబంధించిన రహస్యాలను ఛేదించే దిశగా పురావస్తు పరిశోధనలలో మరో కీలక అడుగు పడింది. సింధు-సారస్వత నాగరికతకు చెందిన ప్రసిద్ధ పురాతన క్షేత్రం 'రాఖీగఢీ' తవ్వకాలలో లభ్యమైన మానవ అస్థిపంజరాలు, అవశేషాలను భారత పురావస్తు సర్వేక్షణ సంస్థ (ASI) అధునాతన శాస్త్రీయ పరిశోధనల నిమిత్తం 'ఆంత్రోపోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా'కు అధికారికంగా బదిలీ చేసింది.



ఈ సుదీర్ఘ శాస్త్రీయ పరిశోధన ముఖ్య ఉద్దేశం.. నాటి సింధు-సారస్వత నాగరికత కాలంలో నివసించిన ప్రజల ఆరోగ్యం, వారి దైనందిన జీవనశైలి, పూర్వీకుల మూలాలు, వివిధ ప్రాంతాలకు సాగిన వారి వలసల సరళిని క్షుణ్ణంగా తెలుసుకోవడమే. ఆధునిక విజ్ఞాన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, సరికొత్త విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి ఈ అవశేషాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించనున్నారు. ఈ పరిశోధనల ద్వారా భారతీయ ప్రాచీన మానవ పరిణామ క్రమం, సంస్కృతికి సంబంధించిన మరిన్ని చారిత్రక నిజాలు వెలుగులోకి వస్తాయని పురావస్తు శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

# రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని చారిత్రాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములను కేటాయించడంపై కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.



న్యూఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. హైదరాబాద్ నగర పరిధిలోని చారిత్రాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్టు అభివృద్ధికి రక్షణ శాఖకు చెందిన భూములను కేటాయించినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, రక్షణ మంత్రికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఉన్నత స్థాయి భేటీలో గాంధీ సరోవర్ భూములతో పాటు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు ఇతర రక్షణ శాఖ భూముల బదిలీ అంశాలు, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ రక్షణ రంగ ప్రాజెక్టుల పురోగతిపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రగతికి, ప్రజా ఉపయోగకర ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ నుండి పూర్తి సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో కేంద్ర మంత్రిని కోరారు.

# మెట్రో రైలు విస్తరణకు సహకరం

తెలంగాణలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీలోని రైల్‌భవన్‌లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అపరిష్కృతంగా ఉన్న మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టు, దానికి అవసరమైన ఆర్థిక సహాయంపై చర్చించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ, రైల్వే మంత్రితో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. మెట్రో విస్తరణ అంశంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో మంగళవారం సమావేశం కానున్నట్లు వెల్లడించారు.



తెలంగాణలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీలోని రైల్‌భవన్‌లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అపరిష్కృతంగా ఉన్న మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టు, దానికి అవసరమైన ఆర్థిక సహాయంపై చర్చించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ, రైల్వే మంత్రితో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. మెట్రో విస్తరణ అంశంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో మంగళవారం సమావేశం కానున్నట్లు వెల్లడించారు.

# మెగాస్టార్ చిరంజీవితో బీజేపీ నేత ఎన్. రామచందర్ రావు భేటీ

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మెగాస్టార్, పద్మవిభూషణ్ చిరంజీవిని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎన్. రామచందర్ రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత పుష్కర కాలంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాల ప్రత్యేక బుక్‌లెట్‌ను ఈ సందర్భంగా ఆయనకు అందజేశారు.**

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ప్రముఖ నటుడు, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత మెగాస్టార్ చిరంజీవిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత 12 ఏళ్ల కాలంలో మోదీ ప్రభుత్వం సాధించిన కీలక విజయాలు, చారిత్రాత్మక మైలురాళ్లను వివరిస్తూ రూపొందించిన ఒక ప్రత్యేక బుక్‌లెట్‌ను రామచందర్ రావు చిరంజీవికి బహుకరించారు.



ఈ ఆసక్తికర భేటీలో భాగంగా వారిరువురు ప్రస్తుత సినిమా రంగ పరిస్థితులు, దేశ నిర్మాణంలో వివిధ రంగాల కళాకారు పాత్రపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రస్తుత పాలనా కాలం (సేవా కాల్) భారత దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని కొనియాడారు. దేశ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ మర్యాదపూర్వక పర్యటనలో రామచందర్ రావుతో పాటు బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇతర ముఖ్య కార్యదర్శులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారతీయ జన్ ఉర్వరక్ పరియోజన

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని మారుమూల రైతులకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి. ప్రధాన మంత్రి భారతీయ జన్ ఉర్వరక్ పరియోజన అందులో ప్రధానంగా చెప్పుకోదగ్గ పథకం. ఈ పథకంలో దేశంలో ఎరువులు విక్రయించే అన్ని కంపెనీలు తమ సబ్సిడీ ఎరువులను 'భారత్' అనే ఒకే బ్రాండ్ పేరుతో విక్రయించాలి. తిరుపతి జిల్లా కాళహస్తి నియోజకవర్గంలోని సుబ్బానాయుడు కండ్రిక గ్రామంలో క్షేత్రస్థాయిలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం కింది రైతుల కోసం ఫ్రెండ్లీ యాప్ ద్వారా ఎకరాకు మూడు బస్తాల యూరియాను ఉచితంగా అందజేస్తోంది.




కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని మారుమూల రైతులకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి. ప్రధాన మంత్రి భారతీయ జన్ ఉర్వరక్ పరియోజన అందులో ప్రధానంగా చెప్పుకోదగ్గ పథకం. ఈ పథకంలో దేశంలో ఎరువులు విక్రయించే అన్ని కంపెనీలు తమ సబ్సిడీ ఎరువులను 'భారత్' అనే ఒకే బ్రాండ్ పేరుతో విక్రయించాలి. తిరుపతి జిల్లా కాళహస్తి నియోజకవర్గంలోని సుబ్బానాయుడు కండ్రిక గ్రామంలో క్షేత్రస్థాయిలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం కింది రైతుల కోసం ఫ్రెండ్లీ యాప్ ద్వారా ఎకరాకు మూడు బస్తాల యూరియాను ఉచితంగా అందజేస్తోంది.

# బ్రిటన్  ప్రధాని పదవికి కీర్ స్టార్మర్ రాజీనామా

 బ్రిటన్ ప్రధానమంత్రి, అధికార లేబర్ పార్టీ నాయకుడు కీర్ స్టార్మర్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన చేశారు. లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్ వెలుపల ఆయన ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. కొత్త నాయకుడి ఎంపిక పూర్తయ్యే వరకు తాత్కాలిక ప్రధానిగా కొనసాగనున్నారు.

లండన్:  రాబోయే కొద్ది వారాల్లో లేబర్ పార్టీ కొత్త నాయకుడిని ఎన్నుకునే వరకు తాను ప్రధాని బాధ్యతల్లో కొనసాగుతానని కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయానికి ముందు ఆయన బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్‌తో ఫోన్ లో మాట్లాడి తన రాజీనామా నిర్ణయాన్ని తెలియజేసినట్లు పేర్కొన్నారు.



ఈ సందర్భంగా కీర్ స్టార్మర్ మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించడానికి తాను సరైన వ్యక్తినా కాదా అనే ప్రశ్న లేబర్ పార్టీలో తలెత్తిందన్నారు. తన పార్లమెంటరీ పార్టీ ఇచ్చిన సమాధానాన్ని తాను ఎంతో గౌరవంతో అంగీకరిస్తున్నట్లు చెప్పారు. తాను తీసుకున్న ప్రతి నిర్ణయం దేశ శ్రేయస్సును, దేశ హితాన్ని ముందంజలో ఉంచి తీసుకున్నదేనని వివరించారు.

దేశంలో నెలకొన్న నిరాశ, నిస్పృహల తర్వాత లక్షలాది మంది ప్రజల జీవితాలను మార్చేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు స్టార్మర్ గుర్తు చేసుకున్నారు. ఆరేళ్ల క్రితం తాను బాధ్యతలు స్వీకరించే నాటికి లేబర్ పార్టీ రాజకీయంగా, ఆర్థికంగా, నైతికంగా పూర్తిగా దివాళా తీసిందన్నారు. ఆ సమయంలో పార్టీ పని అయిపోయిందని చాలా మంది విమర్శించారని, కానీ తాము పార్టీని పూర్తిగా సంస్కరించి, ఆర్థిక వ్యవస్థ, రక్షణ, జాతీయ భద్రతపై ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించి భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చి అందరి అంచనాలను తారుమారు చేశామని ఆయన పేర్కొన్నారు.

# బౌద్ధ పర్యాటక పటంలో తెలంగాణకు మరింత గుర్తింపు: మంత్రి జూపల్లి కృష్ణారావు


**ఫణిగిరి, గాజులబండ బౌద్ధ కట్టడాల పరిరక్షణ పనులకు మంత్రి జూపల్లి శంకుస్థాపన తెలంగాణలోని ప్రాచీన బౌద్ధ వారసత్వ సంపద పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.**



సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి, గాజులబండ బౌద్ధ క్షేత్రాల్లో పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. తెలంగాణ జెన్‌కో (వైటీపీఎస్) సీఎస్ఆర్ నిధులతో ఫణిగిరి బౌద్ధ కట్టడాల పరిరక్షణకు రూ.1.60 కోట్లు, గాజులబండ కట్టడాల సంరక్షణకు రూ.23 లక్షలు వెచ్చించనున్నారు. ఫణిగిరి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన బౌద్ధ వారసత్వ కేంద్రాల్లో ఒకటని మంత్రి పేర్కొన్నారు. బౌద్ధ ధర్మం శాంతి, అహింస, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిందని, అలాంటి చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక, పురావస్తు, వారసత్వ సంపద పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఫణిగిరి, గాజులబండ వంటి బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి ద్వారా తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక పటంలో మరింత ప్రముఖంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. తవ్వకాలలో వెలుగులోకి వచ్చిన శిల్పాలు, శాసనాలు, నాణేలు తెలంగాణ చరిత్ర వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు. పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. ఫణిగిరి బౌద్ధ క్షేత్ర సమగ్ర అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో ప్రధాన రహదారి నుంచి క్షేత్రానికి చేరుకునే అప్రోచ్ రోడ్డు అభివృద్ధి, కొండపైకి వెళ్లే మెట్లదారి నిర్మాణం, పర్యాటక మౌలిక సదుపాయాల కల్పన, సందర్శకుల వసతుల మెరుగుదల చేపట్టనున్నట్లు తెలిపారు.

# ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుగుతోంది. 2014 సెప్టెంబర్ 7వ తేదీన ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగిస్తూ... భారతీయుల అతి ప్రాచీనమైన, అమూల్యమైన విశిష్టమైన ఈ యోగా ప్రక్రియ గురించి తెలియచేశారు. యోగా ప్రక్రియ అంతర్జాతీయ స్థాయిలో జరిగేలా తోడ్పాటు అందించాలని ప్రధానమంత్రి ఆ సమావేశంలో చేసిన ప్రతిపాదన ఫలితంగానే జూన్ 21వ తేదీని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడం విశేషం. కేంద్ర ఆయూష్ మంత్రిత్వశాఖ పిలుపు మేరకు "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" ఇతి వృత్తంతో ఈ ఏడాది యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు.**





**12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుగుతోంది. 2014 సెప్టెంబర్ 7వ తేదీన ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగిస్తూ... భారతీయుల అతి ప్రాచీనమైన, అమూల్యమైన విశిష్టమైన ఈ యోగా ప్రక్రియ గురించి తెలియచేశారు. యోగా ప్రక్రియ అంతర్జాతీయ స్థాయిలో జరిగేలా తోడ్పాటు అందించాలని ప్రధానమంత్రి ఆ సమావేశంలో చేసిన ప్రతిపాదన ఫలితంగానే జూన్ 21వ తేదీని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడం విశేషం. కేంద్ర ఆయూష్ మంత్రిత్వశాఖ పిలుపు మేరకు "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" ఇతి వృత్తంతో ఈ ఏడాది యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు.**

# పద్మ అవార్డుల ప్రదానోత్సవం

దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మ అవార్డుల ప్రదానోత్సవం రెండవ విడత కార్యక్రమం మంగళవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు పద్మ పురస్కారాలను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ తెలుగు చలనచిత్ర నటులు గద్దె రాజేంద్ర ప్రసాద్, మాగంటి మురళీ మోహన్ పద్మశ్రీ పురస్కారాలను స్వీకరించనున్నారు. అలాగే తెలంగాణ నుంచి శాస్త్రవేత్తలు జి.చంద్రమౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్, కుమారస్వామి తంగరాజ్, డెయిరీ విభాగంలో ఎం. రామారెడ్డి మరణానంతరం పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు.









# జాతీయ రహదారులపై వాహన, పంక్చర్ మరమ్మతు కేంద్రాల ఏర్పాటుకు NHAI ఆదేశం

జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల గుండా ప్రయాణించే వాహనదారుల సౌకర్యార్థం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మార్గమధ్యంలో వాహనాలు నిలిచిపోయే సమయాన్ని తగ్గించి, తక్షణ సహాయం అందించేందుకు వీలుగా ప్రత్యేక మరమ్మతు కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించింది.




దేశవ్యాప్తంగా ప్రయాణికుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా భారత జాతీయ రహదారుల సంస్థ ఒక ముందడుగు వేసింది. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల పొడవునా ఉన్న వేసైడ్ అమేనిటీస్ వద్ద వాహన మరమ్మతు సౌకర్యాలు, పంక్చర్ షాపులను తక్షణమే అభివృద్ధి చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ ఉన్నతాధికారులను ఆదేశించింది. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వాహనదారులకు మార్గమధ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా క్షేత్రస్థాయిలో తగిన సాయం అందించడమే ఈ నూతన చొరవ ప్రధాన ఉద్దేశం.




ఈ సరికొత్త సేవల వల్ల జాతీయ రహదారులపై వాహనాలు పాడైపోయి నిలిచిపోయే కాల పరిమితి గణనీయంగా తగ్గుతుంది. అంతేకాకుండా, రహదారి భద్రత ప్రమాణాలు మరింత పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణంలో ఉన్న సాధారణ వాహనదారులతో పాటు నిరంతరం సరుకు రవాణా చేసే భారీ లారీ ఆపరేటర్లకు అత్యవసర సమయాల్లో వేగవంతమైన సాంకేతిక సహాయాన్ని అందించడానికి ఈ కేంద్రాలు ఎంతగానో దోహదపడనున్నాయి.

## కొత్త ఉపాధి విధానంపై సమగ్ర అధ్యయనం



కేంద్ర ప్రభుత్వం జులై 1 నుంచి అమలు చేయనున్న కొత్త ఉపాధి విధానంపై సమగ్ర అధ్యయనం చేపట్టి, తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తుది నివేదిక రూపొందించాలని మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయించింది.పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో నిన్న జరిగిన సమావేశంలో గ్రామీణ సంక్షేమం, వ్యవసాయ రంగం, స్థానిక సంస్థలపై కొత్త విధానం ప్రభావాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రజల అవసరాలు, కూలీల జీవనోపాధి, ఉపాధి అవకాశాల పరిరక్షణ అంశాలను దృష్టిలో ఉంచుకుని వివిధ అంశాల వారీగా అధ్యయనం కొనసాగించాలన్నారు. రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునేలా ఇతర భాజపాయేతర రాష్ట్రాలతో కూడా సంప్రదింపులు జరపాలని మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయించిందని తెలిపారు.

## అంతర్జాతీయ ఒలింపిక్ క్రీడల దినోత్సవం




అంతర్జాతీయ ఒలింపిక్ క్రీడల దినోత్సవం జూన్ 23వ తేదీన నిర్వహిస్తున్నారు. ప్రాచీన గ్రీస్ దేశంలో పుట్టిన ఒలింపిక్ క్రీడలు కొంత కాలం పాటు ఆగిపోయాయి. ఫ్రెంచ్ విద్యావేత్త పియరీ డి క్యూబెర్టిన్ కృషి ఫలితంగా 1894 వ సంవత్సరం జూన్ 23వ తేదీన ప్యారిస్ లోని సోర్బెన్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ- IOC ఏర్పాటయింది. అప్పటి నుండి ప్రతి ఏటా ఇదే రోజున ఒలింపిక్ దినోత్సవం జరుగుతోంది. ఈ కమిటీ ఏర్పాటుతో ఆధునిక ఒలింపిక్ క్రీడలకు నూతన అధ్యాయం మొదలైంది. క్రీడల ద్వారా శాంతి, స్నేహం, ఐక్యతను చాటడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఒలింపిక్ క్రీడల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.

# కూనో నేషనల్ పార్క్‌ను సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




మధ్యప్రదేశ్ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూనో నేషనల్ పార్క్‌ను సందర్శించి 'ప్రాజెక్ట్ చీతా' పురోగతిని సమీక్షించారు. కూనో పార్క్‌లో సహరియా తెగకు చెందిన చీతా మిత్రులు, ట్రాకర్లు,అటవీ సిబ్బందితో ముఖాముఖి సంభాషించారు. దేశంలో మొత్తం 52 చీతాలు ఉన్నాయని, అడవిలో ప్రతి 2 కిలోమీటర్లకు ఇక నీటి కేంద్రం ఏర్పాటు చేసినట్లు వారు రాష్ట్రపతికి వివరించారు

2,



# భువనగిరి కోటపై 'రోప్ వే' పనుల పరిశీలన: పర్యాటక వసతులపై మంత్రి జూపల్లి కృష్ణారావు

యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. చారిత్రక భువనగిరి కోటను సందర్శించిన మంత్రి, పర్యాటకులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రతిష్ఠాత్మక రోప్ వే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణలో చారిత్రక కట్టడాల అభివృద్ధి, పర్యాటక రంగ బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు యాదాద్రి భువనగిరి జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ చారిత్రక పర్యాటక ప్రాంతమైన 'భువనగిరి ఖిల్లా' (కోట)ను మంత్రి సందర్శించారు. కోటపై పర్యాటకుల కోసం కల్పిస్తున్న వివిధ వసతులు, తాగునీరు, రక్షణ చర్యలు మౌలిక సదుపాయాల కల్పనను ఆయన స్వయంగా నడిచి పరిశీలించారు. కోట పరిసరాల్లో ప్రస్తుతం సాగుతున్న వివిధ పర్యాటక అభివృద్ధి పనుల పురోగతి, నిధుల వ్యయంపై అక్కడికక్కడే పురావస్తు, పర్యాటక శాఖ అధికారులను ఆరా తీశారు.

## త్వరితగతిన 'రోప్ వే' పనులు పూర్తి చేయాలి




ఈ పర్యటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు భువనగిరి కోటపైకి వెళ్లేందుకు, అలాగే పైనుంచి కిందికి సురక్షితంగా దిగేందుకు పర్యాటకులు ఎంతో కాలంగా ఆశగా ఎదురుచూస్తున్న ప్రతిష్ఠాత్మక రోప్ వే పనులను అత్యంత క్షుణ్ణంగా పరిశీలించారు. రోప్ వే నిర్మాణంలో జరుగుతున్న సాంకేతిక పురోగతిని, భద్రతా ప్రమాణాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భువనగిరి కోటను సందర్శించే దేశ, విదేశీ పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను స్పష్టం చేశారు. రోప్ వే అందుబాటులోకి వస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందని, అందువల్ల పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత.. ఆరు లక్షల మందికి చీరల పంపిణీ

మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా 'ఇందిరా మహిళా శక్తి' పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. కుషాయిగూడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి మేడ్చల్, మల్కాజ్ గిరి, ఉప్పల్, ఎల్బీ నగర్, సరూర్ నగర్ ప్రాంతాలకు చెందిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభి-వృద్ధి, సాధికారత సాధనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. మల్కాజ్ గిరి మున్సిపల్ కా-ర్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు ఆరు లక్షల మంది మహిళలకు ఈ పథకం కింద చీరలను అందిస్తున్నట్లు వివరించారు.

గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లోనూ అర్హులైన మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కా-ర్యక్రమాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే ఈ పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి ప్రోత్సాహకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో వైభవంగా జగన్నాథ రథయాత్ర.. ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**హైదరాబాద్ కూకట్‌పల్లి ఇస్కాన్ ఆలయ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ జగన్నాథ రథయాత్ర - 2026ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగారు. భక్తుల హరినామస్మరణల నడుమ సాగిన ఈ ఉత్సవం కన్నులపండువగా సాగింది.**

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ఇస్కాన్ ఆలయ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ మహోత్సవానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలో ఇస్కాన్ టెంపుల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథయాత్ర ప్రారంభమైన అనంతరం అశేష భక్తజనవాహిని మధ్య జగన్నాథుడి రథోత్సవం ముందుకు సాగింది.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా భక్తులకు స్వామివారి పవిత్ర ప్రసాదాలను పంపిణీ చేశారు.





## : హైదరాబాద్ స్కూల్‌లో 'కల్మా' హోంవర్క్ వివాదం.. టీచర్‌పై శాశ్వత బహిష్కరణ వేటు

హైదరాబాద్ సైదాబాద్ లోని సక్సెస్ స్కూల్‌లో రెండవ తరగతి హిందూ విద్యార్థినికి 'కల్మా' చదవాలని హోంవర్క్ ఇవ్వడం వివాదానికి దారితీసింది. తల్లిదండ్రులు, హిందూ సంఘాల తీవ్ర నిరసనల నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం సదరు ఉపాధ్యాయురాలు షేక్ ఐషా పర్వీన్‌ను విధులనుండి శాశ్వతంగా తొలగించింది. ఈ ఘటనపై విచారణ జరపాలని తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా, వీహెచ్‌పీ, బీజేపీ నేతలు ఈ ఉదంతాన్ని ఖండించారు.

హైదరాబాద్ సైదాబాద్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న హిందూ విద్యార్థిని స్కూల్ డైరీలో 'కల్మా' పఠించమని హోంవర్క్ కేటాయించడం తీవ్ర కలకలం రేపింది. ఈ పరిణామం విద్యార్థి తల్లిదండ్రులు, స్థానిక నివాసితులు, హిందూ సంఘాల తీవ్ర ఆగ్రహానికి, నిరసనలకు దారితీసింది. అన్ని వర్గాల నుండి విమర్శలు వెల్లువెత్తడంతో పాఠశాల యాజమాన్యం సదరు ఉపాధ్యాయురాలిని విధుల్లో నుండి శాశ్వతంగా తొలగించింది.

### స్కూల్ డైరీలో హోంవర్క్

రెండవ తరగతి చదువుతున్న బాలిక తన స్కూల్ డైరీలో రాసుకున్న హోంవర్క్ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. క్లాస్ టీచర్ ఇస్లామిక్ మత గ్రంథాలలోని అంశాలను కంఠస్థం చేయాలంటూ హోంవర్క్ ఇచ్చిన విషయం తల్లిదండ్రుల దృష్టికి వచ్చింది. విద్యా వాతావరణంలో మతపరమైన అంశాలను రుద్దే ప్రయత్నాన్ని ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, స్థానిక నివాసితులతో కలిసి పాఠశాల అధికారులను నిలదీశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

### యాజమాన్యం కఠిన చర్యలు

ఈ ఘటనపై అన్ని వైపుల నుండి ఒత్తిడి పెరగడంతో సక్సెస్ స్కూల్ యాజమాన్యం ఇవాళ సదరు ఉపాధ్యాయురాలిపై తక్షణ చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది. "సక్సెస్ స్కూల్‌లో మదర్ టీచర్‌గా మీ సేవలు రద్దు చేయబడ్డాయి" అని యాజమాన్యం స్పష్టం చేసింది. సదరు టీచర్ షేక్ ఐషా పర్వీన్ భవిష్యత్తులో సక్సెస్ గ్రూప్ విద్యా సంస్థలలో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడానికి శాశ్వతంగా అనర్హురాలని ఉత్తర్వులో పేర్కొంది. మతపరమైన కార్యక్రమాలు తరగతి గది విద్యకు దూరంగా ఉండాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులు అధికారిక విచారణ కోరారు. పాఠశాల యాజమాన్యాన్ని బాధ్యులను చేస్తూ స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.

### రాజకీయ, సామాజిక విమర్శలు

ఈ ఘటనను విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. పిల్లల సున్నితమైన మనసులపై జరిగిన దాడిగా పేర్కొంటూ వీహెచ్‌పీ జాతీయ ప్రతినిధి వినోద్ బన్సల్ విమర్శించారు. పాఠశాలలు జ్ఞాన దేవాలయాలని, మతపరమైన బోధనలు రుద్దే కేంద్రాలు కావని చెబుతూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు, బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఈ ఘటనపై స్పందిస్తూ.. ఇది తెలంగాణలో మతమార్పిడి మాఫియా పని అని ఆరోపించారు. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల రాజకీయ ప్రయోజనాలే దీనికి ప్రేరణ అని విమర్శిస్తూ సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు.

# సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో సీతారామ సాగర్ ప్రాజెక్ట్ పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టును రీడిజైన్ చేసి బడ్జెట్ పెంచి ఆర్థిక భారం మోపిందని భట్టి విక్రమార్క విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని, ప్రజా ప్రభుత్వంలో ఒక్క పైసా వృథా కాకుండా సీతారామ ప్రాజె-క్టును త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అశ్వాపురం మండలంలో జరుగుతున్న సీతారామ సాగర్ ప్రాజెక్ట్ పనులను మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నతాధికారుల బృందంతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు.

సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలపై భట్టి విక్రమార్క వి-మర్శలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును రీడిజైన్ చేసి, బడ్జెట్‌ను భారీగా పెంచి ఆర్థిక భారం మోపారన్నారు. గోదావరి జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అక్రమాలపై తాము గతంలో అసెంబ్లీ లోపల, బయట కూడా గళం విప్పినట్లు గుర్తుచేశారు.

## నిధుల దుర్వినియోగం లేకుండా నిర్మాణం

గోదావరి నదిపై ఉన్న ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశారని, దీనిని ఎలాగైనా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రాజెక్టులో ఇప్ప-టివరకు ఎంతమేర పనులు పూర్తయ్యాయో అంచనా వేసేందుకే తాము ఈ పర్యటనకు వచ్చామన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా, నాణ్యతా ప్రమాణాలతో సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## సింగరేణిలో రూ.56 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలి: ఏఐటీయూసీ

పెద్దపల్లి జిల్లా రామగుండం ఓసీపీ-5 గనిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరిందని, ట్రాన్స్‌కో, జెన్‌కోల నుండి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమం కోసం అన్ని సంఘాలు ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

పెద్దపల్లి జిల్లాలోని సింగరేణి ఓపెన్ కాస్ట్-5 గనిపై AITUC ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. గని ప్రధాన ద్వారం వద్ద జరిగిన ఈ సమావేశానికి సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నిరసనలో కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలు, బొగ్గు గని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు కార్మికుల దైనందిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం సింగరేణి యాజమాన్య అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని, కార్మిక సంక్షేమానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు.




### సంస్థ మనుగడకే ప్రమాదం


ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. సింగరేణి బొగ్గు గనుల పరిధిలో రోజురోజుకు రాజకీయ జోక్యం మితిమీరిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేవలం ఎన్నికల సమయంలోనే కనిపించే రాజకీయ వేడి, ఇప్పుడు ప్రతిరోజూ సింగరేణి చుట్టూనే తిరుగుతోందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో సింగరేణి సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు.

ట్రాన్స్‌కో, జెన్‌కో విద్యుత్ సంస్థల నుండి సింగరేణికి రావాల్సిన రూ.56 వేల కోట్ల భారీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధుల కొరత వల్ల సంస్థ చిన్న చిన్న అవసరాలకు కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనిని తక్షణమే అధిగమించాలన్నారు.

రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు సింగరేణిని తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలు పార్టీల అనుబంధాలకు అతీతంగా ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితేనే కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు సింగరేణి ప్రగతి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

# రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. సరళమైన ఫీచర్లతో ఐఆర్‌సీటీసీ సరికొత్త 'బీటా' వెర్షన్ వెబ్‌సైట్ ప్రారంభం

రైలు టికెట్ల బుకింగ్‌ను మరింత సులభతరం చేస్తూ ఐఆర్‌సీటీసీ సరికొత్త 'బీటా' వెర్షన్ వెబ్‌సైట్‌ను రైల్వే శాఖ ప్రారంభించింది. అనవసరమైన క్యాప్చాలు, పాప్-అప్‌లు లేకుండా, వేగవంతమైన చెకౌట్, ఒకేసారి అన్ని క్లాసుల సీట్ల లభ్యత చూసుకునేలా 4 కీలక మార్పులతో దీనిని తెచ్చారు. రోజుకు సగటున 14.5 లక్షల టికెట్లు బుక్ అయ్యే ఈ ప్లాట్‌ఫారమ్‌ను మరింత మెరుగుపరిచేందుకు వినియోగదారులు తమ ఫీడ్‌బ్యాక్ అందించాలని రైల్వే శాఖ కోరింది.రైలు టికెట్ల బుకింగ్ ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, వినియోగదారులకు అనుకూలంగా మార్చేందుకు భారతీయ రైల్వే శాఖ ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (IRCTC) సరికొత్త 'బీటా' (Beta) వెర్షన్ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. పాత వెబ్‌సైట్ పనితీరు, ఫీచర్లపై ప్రయాణికుల నుంచి వచ్చిన పలు ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రైల్వే శాఖ ఈ కొత్త అప్‌డేట్‌ను ప్రవేశపెట్టింది. ఈ సరికొత్త బీటా వెర్షన్‌లో ఐఆర్‌సీటీసీ నాలుగు ప్రధానమైన మార్పులు మరియు మెరుగుదలలను చేసింది.




## కొత్త వెర్షన్‌లో 4 విప్లవాత్మక మార్పులు

వెబ్‌సైట్‌లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టే అనవసరమైన క్యాప్చాలు (Captchas), పాప్-అప్‌లు (Pop-ups), ఇతర అంశాలను పూర్తిగా తొలగించారు. ప్రయాణికులు ఒకే చోట అన్ని క్లాసులకు సంబంధించిన సీట్ల లభ్యత వివరాలను ఒకేసారి సులభంగా చూసుకోవచ్చు. టికెట్ బుకింగ్ ప్రక్రియలోని దశలను గణనీయంగా తగ్గించారు. దీనివల్ల ప్రయాణికులు చాలా వేగంగా పేమెంట్ పూర్తి చేసి టికెట్ బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికుల వ్యక్తిగత వివరాలను ఈ వెబ్‌సైట్ సేవ్ చేసి ఉంచుతుంది. దీనివల్ల ప్రతిసారీ వివరాలు టైప్ చేయాల్సిన అవసరం లేకుండా, తదుపరి బుకింగ్స్‌ను చాలా ఈజీగా పూర్తి చేయవచ్చు.

## ఫీడ్‌బ్యాక్ అందించే అవకాశం

ఈ సరికొత్త బీటా వెర్షన్‌ను ప్రయాణికులు నేరుగా IRCTC eTicket Beta Version లింక్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు.అలాగే ప్రస్తుతం అందుబాటులో ఉన్న పాత వెబ్‌సైట్ హోమ్ పేజీపై కూడా దీనికి సంబంధించిన లింక్‌ను పొందుపరిచారు. ఈ సరళీకృత ఫీచర్లపై తమ అమూల్యమైన ఫీడ్‌బ్యాక్ అందించాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖ వినియోగదారులను కోరింది.ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ మొదటిసారిగా 2002లో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ సైట్ ద్వారా ప్రతిరోజూ సగటున సుమారు 14.5 లక్షల రైలు టికెట్ల బుకింగ్స్ జరుగుతున్నాయి. వినియోగదారులు అందించే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా భవిష్యత్తులో మరిన్ని మెరుగుదలలు చేసి, కస్టమర్ సంతృప్తిని పెంపొందించేలా తుది వెర్షన్‌ను రూపొందించనున్నారు.

## రూ.2.19 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

ఎలక్ట్రానిక్స్ తయారీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.2.19 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇందులో రూ.1.27 లక్షల కోట్లతో సెమీకాన్ 2.0, రూ.62,500 కోట్లతో మొబైల్ తయారీ పథకాలు ఉన్నాయి. ఈ వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీ రంగాన్ని బలోపేతం చేసేందుకు భారీ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరాలను వెల్లడించారు. మొత్తం రూ.2.19 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులతో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తోంది.

### సెమీకాన్ 2.0కు భారీ నిధులు





సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు సెమీకాన్ 2.0 పథకానికి రూ.1.27 లక్షల కోట్లు కేటాయించారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా దేశంలో సెమీకండక్టర్ల తయారీ పర్యావరణాన్ని నిర్మించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. అధునాతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తయారీ రంగంలో దేశాన్ని స్వయంసమృద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### మొబైల్ తయారీకి ప్రోత్సాహం

మొబైల్ తయారీ రంగాన్ని మరింత విస్తరించేందుకు రూ.62,500 కోట్లతో ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా మొబైల్ విడిభాగాల తయారీకి, అసెంబ్లింగ్ యూనిట్లకు మద్దతు లభిస్తుంది. ఎగుమతులను పెంచడమే కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ తయారీ రంగానికి కొత్త ఊపునివ్వనున్నాయి.

## ముద్రగడ పద్మనాభం కన్నుమూత




మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రగడ పద్మనాభం మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన వయస్సు 73 సంవత్సరాలు. కాపు ఉద్యమ నేతగా ప్రసిద్ధి చెందిన ముద్రగడ పద్మనాభం1953 జనవరి 22న ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో జన్మించారు. నాలుగు సార్లు శాసనసభ్యుడి, ఒకసారి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికయ్యారు. పద్మనాభం మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కె.చంద్రశేఖర్ రావుతో పాటు పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

## నోయిడాలో ఘోర అగ్నిప్రమాదం.. ఇద్దరు మృతి



నోయిడాలోని నాలుగంతస్తుల భవనంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. దాదాపు 50 మంది భవనంలో చిక్కుకున్నట్లు గుర్తించిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి బాధ్యుడైన భవన యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మరణించారు. నాలుగంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో మరో 50 మంది వరకు భవనంలో చిక్కుకున్నట్లు సమాచారం.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. భవనంలో ఉన్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

భవన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలను విస్మరించినట్లు గుర్తించిన పోలీసులు, భవన యజమానిని అరెస్టు చేశారు. మంటలు ఎలా వ్యాపించాయనే అంశంపై విచారణ చేపట్టారు. ప్రమాద తీవ్రతను బట్టి మరిన్ని అగ్నిమాపక వాహనాలను రప్పించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. భవనంలో చిక్కుకున్న వారిని కాపాడటమే ఇప్పుడు తమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# మంగళంపల్లి బాలమురళీకృష్ణ

## బాల్యం మరియు ప్రారంభ జీవితం



బాలమురళీకృష్ణ 1930 జూలై 6న ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని శంకరగుప్తంలో జన్మించారు. ఆయన తండ్రి ఆయనకు మురళీకృష్ణ అని పేరు పెట్టారు. హరికథా ప్రదర్శకుడైన ముసునూరి సత్యనారాయణ మూర్తి భాగవతార్ బాల్యం లోనే అంత్యంత ప్రతిభతో బాల మేధావిగా కచేరీ చేయడంతో మురళికృష్ణ కు ముందు 'బాల' అనే పేరును చేర్చడంతో, అప్పటి నుండి ఆయన బాలమురళీకృష్ణ గా ప్రసిద్ధి చెందారు. ఆయన తండ్రి మంగళంపల్లి పట్టాభిరామయ్య స్వయంగా ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు కావడం, తల్లి సుప్రసిద్ధ వీణా వాద్య కారిణి కావడంతో, సంగీతం ఆయన బాల్యంలో ఒక భాగంగా ఉండేది.

బాల మురళి కృష్ణ కు కన్న తల్లి అంటే తెలియదు కానీ కన్న తల్లిని మరిపించిన తల్లి, పెంచి పెద్ద చేసిన తల్లి పెద్ద తల్లి (పెద్దమ్మ ) సుబ్బమ్మగారు. ఆవిడ కన్న తల్లి స్థానంలో తల్లిని మరిపించి పెంచింది.



బాల మురళిని పెంచి పెద్దచేసిన అతని పెత్తల్లి సుబ్బమ్మ గారు

ఆయన ఎనిమిదేళ్ల వయస్సులోనే , విజయవాడ లోని ప్రసిద్ధ త్యాగరాజ ఆరాధనలో ఆయన అబ్బుర పరిచే కచేరీ చేశారు. ఆయన అద్భుతమైన గాత్రం అప్పటి నుండి ఆయనకు ఎంతో కీర్తి ప్రతిష్టలను తీసుకు వచ్చింది. వయోలిన్, వయోలా, ఖంజరా, వీణ, మృదంగం వంటి పరికరాలు కూడా పరిపూర్ణంగా నేర్చుకున్నారు. వారి పాఠశాల విద్య కేవలం 6 నెలలు మాత్రమే సాగింది. కానీ బాలమురళి కృష్ణ ఐదు విశ్వ విద్యాలయాల నుండి డాక్టరేట్లు పొందారు. ఆయన సంగీత ప్రస్థానం సొంత రాగాల చుట్టూనే తిరిగింది. ఆయన సాధారణంగా నాలుగు లేదా మూడు స్వరాలతో రాగాలను సృష్టించి, ఆ రాగాల ఆధారంగా బాణీలను కూర్చేవారు. 72 మేళకర్త రాగాలన్నిటితోను బాణీలను కూర్చిన అరుదైన ఘనత కూడా ఆయనకు ఉంది. ఆయనకు విజయవంతమైన సినీ కెరీర్ కూడా ఉంది.

చిన్నప్పటి నుండి వారి కచేరీలు చూస్తూ, రేడియోలో వారి ప్రోగ్రామ్ లు వింటూ పెరిగిన నాకు"మంగళంపల్లి" కుటుంబంలో పుట్టడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. ఎన్ని అవార్డులు వచ్చినా, ఎంత సరస్వతి కటాక్షం ఉన్నా నా చిన్న నాటి నుండి చూస్తున్నాను ... అదే నిరాడంబరత, అదే చిరునవ్వు, అదే బంధు ప్రీతి. నాకు తలచుకుంటేనే గర్వంగా అనిపిస్తుంది. నాకు బాబాయి అవుతారు. బాబాయి .. జులై 6వ తేదీన ఎందుకు చేసుకుంటావు? మనం అంతా తిథులు లెక్కన చేసుకుంటాం కదా! నువ్వు ఏకాదశి నాడు కదా పుట్టావు?అని అడిగితే.. నాకు తిథులు ఇష్టం ఉండదు, తద్దినానికి తిథి చూస్తారు. అందుకే నేను డేట్స్ ప్రకారం ఇష్ట పడతాను అన్నారు.

పద్మ విభూషణ్ లాంటి ఎన్నెన్నో అత్యున్నత పురస్కారాలు, అవార్డులు ఆయన్ని సొంతం చేసుకున్నాయి. అయినా చైతన్యం సంకల్పబలం పత్రిక వారిని ఇంటర్వ్యూ చేస్తున్నప్పుడు మీకు ఇంకా ఏమి చేయాలని ఉంది? అని ప్రశ్నించినప్పుడు, వారు ఈ టీవీ లో వారి సంగీత ప్రపంచానికి సంబంధించిన ప్రోగ్రాములు చేయాలని ఉంది అని పేర్కొనడం జరిగింది. అంతేకాదు వారికి "భారత రత్న" ఇచ్చి ప్రభుత్వం గౌరవిస్తే బావుంటుంది. భారత రత్న కి పూర్తి అర్హులైనప్పటికీ ఇవ్వలేదు. ఇప్పటికైనా వారి పేరుతో పిల్లల చేతికి ఇస్తే, వారి ఆత్మ శాంతిస్తుంది అనేది 'మంగళంపల్లి' కుటుంబ సభ్యుల అభ్యర్ధన. ప్రభుత్వం తొందరగా ప్రకటిస్తుందని వేచి చూస్తూ.....

...నమస్కృతులతో - ఎడిటర్

# షరతులు వర్తిస్తాయి



**ఎలక్ట్రాన్**

మానవదృష్టికి కానీ, లేదా ఇంకా వాస్తవంగా చెప్పుకోవాలంటే మన సామీప్య అంతరిక్షంలో పరిభ్రమణలు చేస్తున్న వెబ్ దుర్భిణిలో కానీ కనిపించే మహావిశ్వంలో బిలియన్ల కొద్దీ గెలాక్సీలు, ఒక్కొక్క గెలాక్సీలో బిలియన్లకొద్దీ నక్షత్ర/సూర్యమండలాలూ, ఒక్కొక్క నక్షత్రం చుట్టూ కనీసం నాలుగైదు గ్రహాలు, ఆ గ్రహాలకి ఉపగ్రహాలూ ఉంటాయనీ ఖగోళ శాస్త్రజ్ఞులు వక్కాణిస్తున్నారు. సైద్ధాంతిక పరంగా వాస్తవమే అయినా చెప్పే సంఖ్యలు కాకి లెక్కలే అనిపిస్తాయి.

ప్రస్తుతం మన భూమి ఉత్తరార్ధ గోళంలో, మధ్య ప్రాచ్యంలో జరుగుతున్న భీకర పోరాటాలకు సంబంధించి ముడి చమురు, డాలర్లు, విస్ఫోటక క్షిపణులు, మానవ చోదక రహిత మందుగుండు గబ్బిలాలు, మిలియన్లు,బిల్లియన్లు. ట్రిలియన్లు అనే పదాలు- కల్ల దృశ్య వార్తాప్రసారాల్లో, హ్రస్వ ముఖాముఖీల్లో లేదా అభిప్రాయ వేదికల్లో, అర్ధరహితమైన ప్రశ్నలు మాటిమాటికీ సంధించే అమ్మాళ్ళకు,అయ్యాలకు పడక్కుర్చీ కుహనా ఆర్థిక శాస్త్రవేత్తల సంచాలనాత్మకమైన విశ్లేషణల్లో, విరివిగా దొర్లుతున్నాయి. అయితే గణితశాస్త్రంలోని సంఖ్యల్ని సామాన్య పాఠకులకు కాస్తంత వివరంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. ఒకట్లు-పదులు-వందలు-వేలు-లక్షలు-పదిలక్షలు (మిలియన్)-వంద లక్షలు కోటి-పది మిలియన్లు ఒక కోటి-వెయ్యి మిలియన్లు ఒక బిలియన్ అంటే వందకోట్లు–వెయ్యి బిల్లియన్లు ఒక ట్రిలియన్ -అంటే లక్ష కోట్లు. డాలరుకు వందరూపాయలనుకొంటే ట్రిలియన్ డాలర్లు వంద లక్షల కోట్లు, అనగా కోటి కోట్లు! ఇవిమట్టుకు కాకి లెక్కలు కావు. అమెరికాలో నెలకి నాలుగువేల డాలర్ల ఉద్యోగమొచ్చి, కనీసం నెలకి అయిదువందల డాలర్లు పొదుపుచేసినా 500x100=50,000 వేలు. అందుకని అడ్డగోలుగానైనా అ . ఆ లకి పోవాలని భారతీయ యువతకు బుర్జు ఖలీఫా అంతెత్తు ఆశలు.

చదువుల పేరిట విదేశాలకి పోయి, అక్కడే స్థిరపడిపోవాలనుకున్న ఇదితో సందులు, గొందులు పట్టేవారిని తన్ని తగలేసి, చేతులకి బేడీలు వేసి, వారి రాకాసి విమానాల్లో తిరిగి పంపేసినప్పుడు వ్యతిరేకపక్షాలు, తల్లిదండ్రులు దేశగౌరవానికి అప్రదిష్ట జరిగిందని నానా గోలా చేశారు. "నాసిరకం చదువులతో, నకిలీ పత్రాలతో వెళ్ళినవారికి ఏదో అవమానం జరిగిందని మీరనుకొంటే, మనదేశ గౌరవమే అటకెక్కి కూర్చుందని మీరెందుకు ఆలోచించరు!? మీకు వంశ గౌరవమే తప్ప దేశగౌరవం ముఖ్యం కాదని తెలిసిపోతోంది!" అని నెమ్మదిగా చివాట్లేయడంతో సద్దు మణిగింది,

ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి, విద్యామంత్రి, గృహవ్యవహారాల మంత్రి, దేశంలోని ప్రముఖ విద్యా సంస్థల అధ్యక్షులు ఓ మూడురోజుల సమావేశంలో బుర్రలు బద్దలుకొట్టుకొని కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

పిల్లలకి అయిదవ ఏడు నిండిన తర్వాతనే పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించాలి. LKG, UKG తరగతులు, పాఠశాలలు నిషిద్ధం. ఈ నియమాన్ని ఉల్లంఘించిన వారికి కఠిన కారాగార శిక్ష. తల్లిదండ్రులు మట్టుకు పిల్లలకు జాతీయ పతాకం గురించి విధిగా చెప్పాలి. రెండు జాతీయ గీతాల్ని కంఠతా వచ్చేటట్లు చూడాలి. నీతి కథలు చెప్పవచ్చు. ప్రాధమిక పాఠశాల మొదలు విశ్వవిద్యాలయాల వరకూ సక్రమమైన క్రీడాస్థలాలు ఉండాలి.

ఒకటి నుంచి పదోతరగతి వరకూ మాతృభాషలోనే పాఠాలు చెప్పాలి. అయిదవ తరగతి నుంచి మాతృ భాషే కాకుండా ఇంగ్లీషు, సంస్కృతాల్ని పాఠ్యాంశాలుగా చేర్చి క్రమేపీ స్థాయి పెంచాలి'

దేశంలోని అన్ని రాష్ట్రా-

లవారికీ ఒకటే పాఠ్యాంశప్రణాళిక ఉండాలి. భారతదేశ చరిత్ర, గణిత, శాస్త్ర విజ్ఞానాలు, పౌరస్మృతి అయి-దవతరగతి నుంచి అంచెలంచె-లుగా విశ్వవిద్యాలయాల స్థాయి వరకూ చెప్పాలి.

పరీక్షలన్నీ రోజువారీ క్రమంగా ఒకే సారి దేశమంతటా జరగాలి. విజయ శాతం మార్కులు కనీసం 50 రావాలి.

మానవ మేధ సృష్టిం-చిన కృత్రిమ మేధ ప్రశ్నాపత్రా-ల్ని కూర్చడం, కలనం చేయడం జరుగుతుంది.

ఈ ముఖ్యమైన సమాచారా-న్ని హస్తినాపురం కొత్త లోకసభ నాల్గవ పాతాళ అంతస్తులోని కృత్రిమ మేధకు మేతగా వేయడం జరిగింది. అయిదో రోజు సాయం-త్రానికి శ్రీ కృమే గారు పాఠ్యాంశప్ర-ణాళిక తయారు చేయడం, నెలా-ఖరుకు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యపట్టణాల్లోనూ ముద్రణా యంత్రాలు లక్షలాది పుస్తకాలని ముద్రించి విద్యార్థులకు అందేట-ట్లు చేయడం జరిగింది. అప్పటికి వేసవి సెలవ లు ముగిసి దేశవ్యా-ప్తంగా విద్యాలయాలన్నీ జూన్ 16 వ తారీఖున తెరవబడి, కొత్త వి-ద్యాసంవత్సర తరగతులు మొద-లైయయాయి. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపన్యాసకులు, ప్రాధ్యాపకులు లేక ఆచార్యులు ఆ పుస్తకాలని ఇళ్ల దగ్గర చదవడం మొదలుపెట్టి క్లాసుల్లో పాఠాలు చెప్పడం మొదలు పెట్టారు.

ఏ రంగంలోనైనా, ఏ విషయం-లోనైనా ఏదైనా నూతన విధానం అమలు పరచినప్పుడు ప్రయో-గమనేది అవసరం అవుతుంది. అందుచేత అర్థ సంవత్సరం పరీక్షలకని ఢిల్లీ లోని పాతాళ గృహంలో శ్రీ కృమేగారు ప్రశ్న పత్రాలు తయారుచేయడం, పరీ-క్షలు జరగడం అయిపోయింది. విద్యార్థులు రాసిన జవాబుపత్రాలు రాష్ట్ర కృమే అనుసంధాన కేంద్రాల-ద్వారా ఢిల్లీ పాతాళ కేంద్రానికి చే-రిపోయాయి. రెండోరోజు సాయం-త్రానికి ఫలితాలు వచ్చేశాయి. దేశవ్యాప్తంగా నూటికి తొంబై శాతం విద్యార్థులు డింకీలు కొట్టేశారు. వి-ద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా-లయాలు, గురువులు, యాజమా-న్యాలు, గగ్గోలు పెట్టడం జరిగింది..

ప్రధానమంత్రి, విద్యామంత్రి పాతాళ గృహంలోకి వెళ్ళి కృమేని అడిగారు.

"ప్రతి ప్రశ్నా పత్రం మీదా మొదట్లోనే చిన్న అక్షరాలలో 'సమాధానాలు మీ స్వంత వా-క్యాలలో వ్రాయాలి' అన్న ఒక షరతు పెట్టాను. కొందరు పుస్త-కంలో ఉన్నదానిని దింపేశారు. కొంతమంది గురువులు చెప్పిన క్లాస్ నోట్స్ దింపేశారు. కొందరు మనం ముద్రించిన పుస్తకాలకి ఎవరెవరో వ్రాసిన మార్గదర్శక పుస్త-కాలలోంచి దింపేశారు. పాఠాలని అర్థం చేసుకొని తమ స్వంత వా-క్యాలతో సమాధానాలు వ్రాసిన-వారి సంఖ్య కేవలం పది శాతం మాత్రమే. అలాగని వారికి నూటికి నూరు మార్కులొచ్చాయని కాదు. వారు నా షరతులను గమనిం-చినా, గమనించకపోయినా వారు వ్రాసిన సమాధానాలు పాఠాలని అర్థం చేసుకొని వ్రాసినవి. దేశాని-కింతకంటే ఏం కావాలి? అయినా ఏమైనా మార్పులు చేయాలంటే చెప్పండి," అన్నాడు కృమే .

ఇద్దరూ బయటకి వచ్చి లోగొంతులో మాట్లాడుకొన్నారు. "వాస్తవానికి పది శాతం మెరిక-ల్లాంటివారు మనకి చాలు. కాని వాళ్ళందరూ విదేశాల్లోని సంస్థలకి అధ్యక్షులుగా ఎదిగిపోతే మనకి రెండిందాల నష్టం. మనం మేధా-వులను కోల్పోవడమే కాక, వాళ్ళు వలసలకు వెళ్ళి ఆ దేశ పౌరస-త్వాన్ని అందుకొన్న తర్వాత, ఆ దేశానికి మనదేశానికి కలహాలు ఏర్పడితే- విరిగిన వేలు మీద మూత్రాభిషేకం కూడా చేయరు! ప్రాంతీయ కృత్రిమ మేధ అను-సంధాన కేంద్రాలకి, కేంద్రవ్యవస్థ-కి మధ్య ఒక లింకు తెగిపోయిన కారణంగా ఇటువంటి వైపరీత్యం జరిగిందనీ నిజానికి తొంబై శాతం విద్యార్థులు చాలా మంచి మా-ర్కులతో విజయం సాధించారని ప్రకటించండీ" అన్నాడు ప్రధాన మంత్రి.

"అవునుసర్! అలాగే చేద్దాం. లేకపోతే మనకి వోటర్లు తగ్గిపోతా-రు," అన్నాడు విద్యామంత్రి.

"ఏది ఏమైనా చాలా స్థాయి గల పాఠ్య పుస్తకాలు ప్రచురితమైయి-యాయి. దేశమంతా ఒకటే పాఠ్య ప్రణాళిక ఆరంభమవడం శుభ-సూచికం. అయితే వచ్చే సంవ-త్సరాంత ' పరీక్షల్లో Answer in your own words అనె షరతును తీసేయమందాం. తర్వాత నెమ్మది నెమ్మదిగా విద్యార్థులను దారికి తీసుకు వద్దాం."

విద్యామంత్రి కృమేకి కబురు చె-ప్పడానికి భయపడుతూ లోపలికి వెళ్ళాడు.

***

# కాశీమజిలీ కథలు

కాశీమజిలీ కథలు-ఏడవ భాగం తరువాయి)

డా. మాదిరాజు బ్రహ్మానంద రావు




మంత్రియైన ప్రవరుడు తన మిత్రులందరినీ ఒకేచోటి-కి చేర్చుతానని కళావతికి మాట ఇచ్చిన తర్వాత తన చిత్రపటాన్ని దేశంలోని అన్ని సత్రాల ద్వారాలకు కట్టించ-టం వరకు పూర్వభాగంలో చెప్పుకున్నాం. తరువాతికథ ఇప్పుడు చెప్పుకుందాం.

మంత్రిగారింట ప్రతిరోజు బట్టలను ఉతకటానికి పి-శునవతి అనే ఒక చాకలామె వస్తుండేది. ఒకరోజు మంత్రి ఇంటనున్న కాంచనవ-ల్లి ఏమరుపాటుతో ఉత-కవలసిన బట్టలతోపాటు తాను విడిచిన అవికను కూడా వేసింది. ఆ మూట తీసుకొని రాజుగారింటికి వారి బట్టలను కూడా తీ-సుకోటానికై ఆ రజక వనిత వెళ్ళింది. మాటల్లో పడి రాజు భార్య చాకలామెతో 'మంత్రి భార్య అందగత్తేనా' అని అడిగింది. దానికామె 'ఆమె అపురూప సౌందర్య-వతి యని-ఆమె అందంతో పోలిస్తే మీ అందమేమాత్రం సరిపోలేదని –కావాలంటే ఆమె తొడిగివిడచిన అవికే సాక్ష్యమంటూ చూడ'మని మంత్రియింటి బట్టలనుం-డి అవికను బయటకు తీసి చూపింది. రాజు భార్య ఆ అవికను పట్టుకొని చూస్తూ ఆమె తొడిగిన 'ఈ అవికే ఇంత అందంగా ఉంటే ఆమె ఇంకెంత అందంగా ఉంటుందో'అని ఆలోచిం-పసాగింది. ఇంతలో రాజు కందర్పకేతువక్కడికి వచ్చి అవికను పదేపదే చూస్తున్న రాణిని 'ఈ అవిక ఎవ్వరి'దని అడిగాడు. 'ఇది మంత్రిభా-ర్యదని-ఆమె చాలా అంద-గత్తె' అని రాణి చెప్పింది. తన భార్యే ఇతరవనితను అందగత్తె అని మెచ్చు-కుంటుంటే-రాజు మంత్రి భార్యను చూడాలని ఆరాట-పడసాగాడు.ఇందుకు భార్య సహకారం కూడా అవసర-మని భావించి అప్పటికప్పు-డే ఒక ఉపాయాన్ని ఆలో-చించాడు. 'రాణీ! మనం రేపు మంత్రిదంపతుల-కు విందునకు పిలుద్దాం. నీవు స్వయంగా భోజనాలు తయారు చేసి నీవే వడ్డన చేస్తే ఆమె ఎంత అందగత్తో తెలుసుకోవచ్చు' అన్నాడు. మర్నాడు రాజు మంత్రి ప్ర-వరునితో 'మా ఇంటికి రేపు భోజనానికి రమ్మ'ని కోరాడు. మర్నాడు మంత్రి ఒక్కడే భోజనానికి వచ్చాడు. రాజు భార్య స్వయంగా వడ్డింప-గా ఇరువురు ఆనందంగా భోజనం చేసారు. మంత్రికి అతని స్థాయికి మించి రాజు మర్యాదలు చేసాడు. రాజు చేసిన ఈ మర్యాద-లతో మంత్రికి రాజదంప-తులను కూడా తన ఇంటికి ఆహ్వానించేంత అవసరా-న్ని కల్పించాడు. దానితో మంత్రి రాజును 'తన ఇంటికి

విందుకు రమ్మ'ని మొగమోటంతో ఆహ్వానించాడు.

మంత్రికి రాజు చేసిన పన్నాగం అర్థమైంది. తన ఇంటనున్న కాంచనవల్లి తన భార్య కాదు. ఆమె ఎవరో తనకింతవరకు తెలియదు. ఆమెతో ఇంతవరకు మాట్లాడనేలేదు. అయినా రాజదంపతులను తాను విందుకు ఆహ్వానించాడు. రాజు భార్య తనకు స్వయంగా వడ్డిస్తే తాను మాత్రం పరాయివాళ్ళతో రాజదంపతులకు వడ్డింప చేయించడం బాగుండదని మంత్రి ఆలోచిస్తున్నాడు. ఈ గండం ఎట్లా గట్టెక్కాలని అన్నం మానేసి ఆలోచిస్తూ దిగులు పడసాగాడు. తమ యింటనున్న వృద్ధవనిత ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న కాంచనవల్లి 'రేపు రాజును విందుకు ఆహ్వానించవలసిందిగా' వృద్ధురాలిచే చెప్పించింది. మర్నాడు రాజు మంత్రి ఇంటికి భోజనానికి వచ్చాడు. కాంచనవల్లి మొదటిసారిగా ఒక రకమైన నగలు పట్టుబట్టలను




ధరించి ఇద్దరికీ వడ్డించింది. రెండవ సారి మూడోసారి కూడా ఆభరణాలను వస్త్రాలను మార్చి మార్చి ధరించి వడ్డన చేసింది. మంత్రికి ఆమె ఒక్కతే కాదు ముగ్గురు ఉన్న భార్యలు ఉన్నారని రాజు భ్రమపడేటట్టు చేసింది. రాజు తన మందిరానికి వెళ్లి రాణితో మంత్రికి ఒక్కరే కాదు ముగ్గురు అపురూప సౌందర్యవతులయిన భార్యలున్నారన్నాడు. రాణికి కూడా వారికి చూడాలని కుతూహలం కలిగింది. మర్నాడు రాణి మంత్రితో 'రేపు పర్వదినం. పర్వదినం నాడు సముద్ర స్థానం చేస్తూ భార్యలతో కట్టుబట్టలతో మునిగితే పుణ్యం వస్తుంది. నీవు ఆ ప్రయత్నం చేయమ'ని చెప్పింది. ఈ విధంగానైనా ఆ సౌందర్యవతులను చూడవచ్చని రాజు రాణి అనుకున్నారు. మంత్రి ఇంటికి చేరి ఇంకా దిగులు పడసాగాడు. ఒకసారి అంటే-ఆమె ఆపదనుండి గట్టెక్కించింది. మరోసారి సహాయం చేయమని అడిగితే ఆమె ఒప్పుకుంటుందా? ఎట్లా అడిగాలనుకుంటూ అన్నం మానివేసాడు. ఈ విషయాన్ని వృద్ధస్త్రీ ద్వారా తెలుసుకొన్న కాంచనవల్లి దీనికి తగిన ఉపాయాన్ని చెప్పింది. 'ఏడు పల్లకీలు ఏడు రకాల నగలు ఏడు రకాల వస్త్రాలు -తెప్పించమని -సముద్రపుటొడ్డున ఏడు గుడారాలు ఏడు ద్వారాలుండేటట్టుగా ఏర్పాటు చేయించమని చెప్పింది. మంత్రి ఆ విధంగానే చేశాడు. మర్నాడు కాంచనవల్లి ఒక పల్లకిలో తాను కూర్చుని మిగిలిన పల్లకీల్లో నగలు, పట్టుబట్టలు ఉంచి పల్లకి తలుపులు మూయించి అట్టహాసంతో సముద్రం వద్దకు వెళ్ళింది. రాజదంపతులు ఇదంతా

ఆశ్చర్యంగా చూస్తూ 'ఈ పల్లకిలో వారెవ'రని అక్కడున్న వారినడిగారు. 'ఇవన్నీ మంత్రిగారి భార్యలవని వారు చెప్పారు. సముద్రపుటొడ్డున ఒక గుడారంలో కాంచనవల్లి ప్రవేశించి ఒక ద్వారం నుండి స్నానం చేసి -మిగిలిన ఆరు గుడారాలు ఆరుద్వారాలనుండి బట్టలు నగలు మారుస్తూ స్నానం చేసి వచ్చింది. ఇదంతా చూస్తున్న రాజు రాణి ఇంకా ఆశ్చర్యపోసాగారు. మంత్రికి ముగ్గురు భార్యలు కాదు. ఏడుగురు భార్యలని భ్రమపడసాగారు. మర్నాడు రాణి ఒక తెలివైన దాసిని పిలిచి ఆమెకి ఏడు వారాల నగలు ఏడు రకాల పట్టుబట్టలనిచ్చి మంత్రిగారి భార్యల పేర్లు వివరాలను తెలుసుకొని రమ్మని పంపించింది. ఆమె రాణి ఇచ్చిన కానుకను తీసుకొని మంత్రి దగ్గరికి వెళ్లి రాణి సందేశాన్ని చెప్పింది. మంత్రి మొదటి దిగులుపడినా తర్వాత 'ఆమె నాకంటే బుద్ధిమంతురాలు దీనికి తగిన ఉపాయాన్ని ఆమే ఆలోచించగల'దని అనుకొంటూ ఈ విషయాన్ని అవ్వ ద్వారా కాంచనవల్లికి చెప్పించాడు. కాంచనవల్లి తాను చేయదలచుకొన్న తంత్రాన్నంతా అవ్వకు చెప్పి ఆమెనావిధంగా చేయమన్నది. ఏడు వారాలనగలతో వస్త్రాలతో దాసి వచ్చి అవ్వను కలిసింది. దాసి రాణి పంపించిన కానుకలను చూపిస్తూ 'మంత్రిగారి భార్యలను పిలిస్తే వాటిని వారికిస్తా'నని చెప్పింది. అందుకు అవ్వ నవ్వి "నీకు సవతుల సంగతి తెలియదా! ఎంతటి గొప్పవారైనా ఒకరంటే ఒకరికి పడుతుందా! అందరూ కలిసి వచ్చేటంత సఖ్యం వారి మధ్య లేదు. మంత్రిభార్యలెనిమిదిమంది ఎప్పుడూ కలిసిఉండరు. కావాలంటే ఆ ఎనిమిదిమందిని విడివిడిగా పిలవమంటే పిలుస్తాను". అని అంది. దాసి ఇంకా ఆశ్చర్యపోయి 'మంత్రిగారికి ఏడుగురు భార్యలనే మా రాణిగారు ఏడుగురకు కానుకలు పంపారు. ఇప్పుడు నీవు ఎనిమిదిమందంటున్నావు. వారెవరు వారిపేర్లేమిటి చెప్పు' మంది. దానికి అవ్వ "శ్రీకృష్ణుడికి అష్టమహిషుల్లాగా మంత్రికి కూడా ఎనిమిది మంది భార్యలున్నారు. వారి పేర్లు కూడా శ్రీకృష్ణపత్నుల పేర్లే. ఇప్పుడునేను మంత్రిగారి మొదటి భార్య అయిన రుక్మిణిని పిలుస్తున్నా"నంటూ 'ఓ రుక్మిణీ!' అని పిలిచింది. అవ్వ ఆ విధంగా మిగిలిన ఏడుగురిని శ్రీకృష్ణుని భార్యల పేరుతో పిలిచింది. కాంచనవల్లి ఎప్పటికప్పుడు నగలు, వస్త్రాలు, అలంకారాలు గొంతును, రూపాలను మారుస్తూ దాసిని నమ్మించింది. దాసి ఆశ్చర్యంతో రాజదంపతులకు జరిగిందంతా చెప్పి మంత్రి భార్యలెనిమిదిమంది అపూర్వ సుందరీమణులని-సాక్షాత్తు దేవతా కాంతలని వారొక్కక్కరు ఒక్కొక్క విద్యలో ప్రవీణలు అంటూ వారిని పొగిడింది. రాజు మంత్రి అదృష్టానికి అసూయ పడసాగాడు.

ఇంతవరకు మంత్రి ప్రవరుని చూడని కాంచనవల్లి మొదటిసారిగా అతనిని చూసింది. ఆమెకు అతనిపై ప్రేమ కలిగింది. తాను పెండ్లాడాలనుకున్నజయంతు-

నినుండి దైవమే తమను విడదీసిందనుకొంది. తన యింటిలోనున్నా, తనపై ఆధారపడినా ఏనాడు తనను కన్నెత్తి చూడని ఆతని జితేంద్రియత్వాని-కి- ఆతని మంచి నడ-వడికకు- అందానికి ఆమె ఆకర్షితురాలైంది. ప్రవ-రునికి తనపై గల అభి-ప్రాయమేమిటో తెలుసు కోవాలనుకుంది. ఆమె అవ్వను 'తాను సముద్ర స్నానం చేసే సమయంలో తన కాలికి చేపముల్లు గుచ్చుకున్నదని- బాగా నొప్పి చేస్తున్నదని-దాన్ని తీయాలనే వంకతో మంత్రిని తన వద్దకు రప్పించమ-ని కోరింది. అవ్వ మంత్రికి చెప్పగా మంత్రి కాంచనవ-ల్లి వద్దకు వచ్చాడు. ఆమె మనసు విప్పి తన ప్రేమ గురించి చెప్పింది. మంత్రి సంతోషించి ఆమెను చూసి సానుకూలమైన తన అభి-ప్రాయాన్ని చెప్పాడు. అప్ప-టికప్పుడే వారు గాంధర్వవి-ధిని పెండ్లాడారు.

దండుని కథ

ప్రవరుని కథ కొంతసేపట్లా ఉంచి మఱ్ఱిచెట్టు పైన ఉత్తర దిక్కుగా వెళ్లిన కంసాలి కు-మారుడైన దండుని కథ ఇప్పుడు చెప్పుకుందాం. దండుడు ఉత్తరంవైపు ఉన్న మఱ్ఱిచెట్టుకొమ్మపై నాలుగు రోజులు ప్రయాణం చేసి ఒక కొమ్మచివరకు చే-రుకున్నాడు. అక్కడ నంద-నవనం వంటి ఒక ఉద్యా-నవనం కనిపించింది. ఉద్యానవనంలో కొంతసేపు విశ్రాంతి తీసుకుని తరువత కొంత లోపలికి వెళ్లి అక్కడ ఉన్న ఒక పువ్వును వాసన చూసాడు. వెంటనే అతడు చిలుకగా మారిపోయా-డు. ఆ సమయానికి ఆ ఉద్యానవనానికి విద్యాధ-రకన్య అయిన విద్యు-త్ప్రభ విహారానికి వచ్చింది. ఆమె చేతిపై ఈ చిలుక వ్రాలింది. ఆమె కూడా ఆ చిలుకను అపురూపంగా చూస్తూ దానిని పెంపుడు చిలుకగా భావించింది. ఆ చిలుక కూడా ఆమెకు సర-సమైన కబుర్లు చెప్పసాగిం-ది. ఆమె ఆ చిలుకను వి-ద్యాధరలోకానికి తీసుకొని వెళ్ళింది. అక్కడా చిలుక స్వేచ్ఛగా విహరింపసాగిం-ది. విద్యుత్ప్రభ చిలుకను ఏనాడు పంజరంలో పెట్ట-లేదు. చిలుక కూడా ఎక్కడ తిరిగి వచ్చినా ఆమె వద్దకే వచ్చేది. విద్యాధర లోకంలో పాఠశాలలో విమానాలు చేయటం నేర్పుతుంటా-రు. స్వేచ్ఛగా తిరుగుతూ ఆ చిలుక ఒక పాఠశాలకు చేరి విమానాలు చేసే విద్యనంతా సూక్ష్మబుద్ధితో నేర్చుకుంది. ఒకసారి విద్యుత్ప్రభ తన మాతామహుడైన మయుని ఇంటికి వెళ్లి అపురూ-పంగా తనకు ఉద్యానవ-నంలో దొరికిన చిలుకను చూపించింది. అప్పుడు మయుడు ఆమెతో "అమ్మా! నీవు విహరించే ఉద్యానవ-నం లోని ఒక పొదరింట్లోని పూలను ఎప్పుడు వాసన చూడకు. అట్లా చూసిన-వారు చిలుకగా మారిపో-తారు. పొరపాటున వాసన చూస్తే ఆ పొదరింటిలోనే ఒక పూలగుత్తి ఉంటుంది. దానిని వాసన చూస్తే తిరిగి అసలు రూపం వస్తుం"దని చెప్పాడు. ఆ మాటలను విన్న చిలక రూపంలో ఉన్న దండుడు సంతోషించాడు.

(ఇంకా వుంది)

# స్వీయ అవగాహన నుండి సమగ్ర విజయం వరకు



పాలకుర్తి రామమూర్తి

ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన పుస్తకం..స్టీఫన్ కోవీ వ్రాసిన "The Seven Habits of Highly Effective people" (అత్యంత ప్రభావవంతమైన ఏడు అలవాట్లు). ఆ పుస్తకం వ్యక్తిగత పరిణామ శీలతకు శక్తివంతమైన పాఠాలుగా వ్యవహరిస్తుందని పలువురి అభిప్రాయం. పరాధీనత నుండి స్వేచ్ఛవైపు నడిపించే గ్రంథంగా యాజమాన్య నిర్వహణా నిపుణులు పలువురు దీనిని ప్రశంసించడం కనిపిస్తుంది. వ్యక్తి ప్రభావశీలత పరిణామక్రమంలో పరాధీనత నుండి స్వతంత్రత ద్వారా పరస్పరాధారిత దాకా సాగడం వల్ల సార్థకమౌతుంది. ఆ ప్రక్రియలో వ్యక్తిగత విజయం నుండి విస్తరిస్తూ సామాజిక విజయాన్ని సాధించేందుకు క్రమానుగతమైన ఆలోచనావిధానాన్ని జాగృతం చేస్తుందీ ఈ పుస్తకం.

స్టీఫన్ కోవీ చెప్పిన "అత్యంత ప్రభావశీలుర ఏడు అలవాట్లు"...

1. Be Proactive (క్రియా సంసిద్ధత)
2. Begin with the End in Mind (అంతిమ ఫలితం ధ్యాసతో ఆరంభించడం)
3. Put First Things First (ప్రాధాన్యతా క్రమాన్ని గుర్తించి ముందు విషయాలు ముందుగా పెట్టుకోవడం)
4. Think Win-Win (గెలుపు / గెలుపు ఆలోచన)
5. Seek First to Understand, Then to Be Understood (ముందు అర్థం చేసుకోండి, తరువాత అర్థం కండి)
6. Synergize (సమ్మిళిత శక్తి)
7. Sharpen the Saw (రంపానికి పదును పెట్టుకోవడం)

వ్యక్తి పరాధీనుడైన వేళ తన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను కోల్పోతాడు. ఆ మానసిక స్థితి నుండి స్వేచ్ఛాస్థితికి చేరేందుకు ప్రయత్నించాలి. దానికి సర్వ సమర్పణా భావనతో (భక్తితో) ఒక సమర్థుడైన గురువును (లేదా మెంటార్ ను) ఆశ్రయించడం అవసరం. అతని మార్గదర్శనను త్రికరణశుద్ధిగా స్వీకరించాలి. ఆ మార్గం సిద్ధించే దాక పట్టువదలక అభ్యాసం చేయాలి. ఆ ప్రక్రియలో మేధ వికసితమై క్రొత్త ఆలోచనలను అందిస్తే.. వాటిని పరిశీలించి, విశ్లేషించి, అవసరమైన మార్పులు చేర్పులతో, వాటిని అనుమోదించాలి... ఆచరణలోకి ఆహ్వానించాలి. దానితో పరాధీనత నుండి బయటపడి స్వతంత్రతను పొందే అవకాశం ఉంటుంది.

స్వేచ్ఛ లేదా స్వతంతతను సాధించే క్రమంలో క్రియా సంసిద్ధతను ఆదరించాలి. అంటే చైతన్యశీలియై ముందుగానే స్పందించడం అలవరచుకోవాలి. తనదంటూ ప్రత్యేకమైన దృష్టికోణాన్ని ఏర్పరచుకొని దానిని సూత్రీకరించుకోవడం జరగాలి. ఏ పనిని ఆరంభించాలన్నా.. దాని అంతిమ ఫలితం ఎలా ఉంటుందో దర్శించగలగాలి. అంతిమ ఫలితాన్ని దర్శించలేని ఆరంభం నిష్ప్రయోజనంగా ముగుస్తుంది. ముఖ్యంగా నిర్వహించవలసిన పనులు లేదా కర్తవ్యాన్ని గుర్తించి వాటి వాటి ప్రాధాన్యతా క్రమంలో వాటిని నిర్వహించే ప్రణాళికలను సిద్ధంచేసుకోవాలి. ఏది త్వరగా నిర్వహించాలి, ఏది అవసరం.. వాటిని ఆయా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడం వల్ల ఒత్తిడిని జయించి ముందుకు

సాగే అవకాశమూ ఉంటుంది. దానితో వ్యక్తిగతంగా ఆంతరంగిక విజయాన్ని సాధించగలము. మనసులో విజయాన్ని దర్శించగలిగిన వారు సగం కార్యాన్ని సాధించినట్లుగానే భావించాలి.

అయితే పరాధీనత ఎంతటి ప్రమాదకరమో.. స్వేచ్ఛ అహంకారాన్ని ప్రసాదిస్తే అంతకన్నా ప్రమాదకారిగా పరిణమిస్తుంది. పరాధీనత, స్వతంత్రత కన్నా పరస్పరాధీనత ఉత్తమోత్తమం. దానివల్ల కార్యసాధన సులువవడమే కాక ఫలితాలను అందరూ ఆస్వాదించ గలుగుతారు. పరస్పర సహకారం వ్యక్తిగత పని భారాన్ని తగ్గించి మరింత పరిణత ఆలోచనా విధానానికి రూపాన్నిస్తుంది. దానికై గెలుపు / గెలుపు సూత్రాన్ని పాటించడం ఉత్తమం. నీవు గెలవాలి, నేను గెలవాలి.. దానితో ఇరువురమూ ప్రయోజనాన్ని పొందగలుగుతామనే విధానం అవగతం కావాలి. అది పొసగని నాడు ఆ సమయానికి ఇద్దరి మధ్య ఆ ప్రత్యేకమైన పరిస్థితులలో అవగాహన కుదరక పోయినా భవిష్యత్తులో ఉత్తమ సహకారానికై ప్రయత్నించే అవకాశం ఉంటుంది. దానికి ప్రాతిపదిక ఇతరుల దృష్టికోణం నుండి ఆలోచించడం. ఆ పరిస్థితులలో మనమే ఉంటే ఎలా ప్రవర్తిస్తామనే ఆలోచన పరుల పట్ల సహానుభూతికి దారి చూపుతుంది. ముందు ఎదుటివారిని అవగాహన చేసుకునేందుకు ప్రయత్నించడం వల్ల..




మనలను అర్థం చేసుకునేందుకు ఇతరులకు అవకాశం ఉంటుంది. "మా ఇంటికి వస్తే మాకేమి తెస్తావు.. మీ ఇంటికి వస్తే మా కేమి ఇస్తావనే" ఆలోచనా విధానం వల్ల కార్యాలు భగ్నమౌతాయే కాని సాఫల్యతను సాధించలేవు. పరస్పర సహకారంతో రెండు వర్గాల మధ్య సహానుభూతి (సానుభూతి కాదు) పరిమళిస్తుంది. ఇది వ్యక్తిగత, బాహిరమైన విజయానికి మార్గం వేస్తుంది.

కార్యాన్ని నిర్వహించాలి అనుకుంటే కార్య స్వరూప స్వభావాలను సమగ్రంగా ఆలోచించాలి, దర్శించాలి. మనకు నష్టం కలగని విధానంలో ఎదుటివారి అవసరాలు తీర్చేందుకు మానసికంగా సిద్ధమవడమే కాక దానిని ఆచరణలో చూపాలి. ఇతరులు విజయాన్ని సాధిస్తే నిజాయితీగా వారిని అభినందించే మానసిక స్థితిని సంతరించుకోవాలి. ఇతరులను మనఃస్ఫూర్తిగా అభినందించడం అంటే మనలను మనమే గౌరవించుకోవడం. మన మానసిక స్థితిని ఉన్నతీకరించుకోవడం.. కార్య సాఫల్యతా విలువలను పెంచడం జరుగుతుంది. దీనివల్ల సామూహిక (సామాజిక) విజయాన్ని సాధించ గలుగుతాము.

ఈ స్థితిలో వ్యక్తిగత గౌరవం పెరగవచ్చు. దానిని బృంద విజయంగా కాక వ్యక్తిగత విజయంగా భావించడం అవివేకమౌతుంది. సమష్టి తత్త్వమే విజయ సాధనా మార్గం. "నేనే" అనే భావనకు దూరంగా ఉండాలి అంటే నిరంతర చింతన అవసరం. దానినే ఆత్మాధ్యయనం అందాము. ఇది వ్యక్తిగత సామాజిక బంధంతో ముడిబడి ఉంటుంది. అవగాహనతో ఉన్నతీకరించబడుతుంది. వివిధమైన పనులు అంగీకరించడం, అంకితభావనతో నిమగ్నమై పనిచేయడం, బాధ్యతతో వాటిని పూర్తిచేయడం వల్ల కార్యక్షేత్ర పరిధి విస్తృతమౌతుంది. నిర్బంధంగా భావించే పనులు మనోల్లాసాన్ని కలిగిస్తాయి. ఆత్మ వినూతన తేజస్సుతో పరిడవిల్లుతుంది.

దానితో హృదయంలో ప్రాకృతిక శక్తిని ఆవాహన చేసుకోవడం.. దానిని నిరంతరం అభ్యసన, మూల్యాంకన విధానాల ద్వారా సానబట్టుకోవడం వల్ల ఉత్తమత్వం ఉత్తేజితమై ప్రజ్ఞ పరిమళిస్తుంది.

ఈ స్థితిలో వికసన విస్తరణగా పరిణతి చెంది అభ్యుదయాన్ని ప్రసాదిస్తుంది. అపారమైన అంతర్గతమైన శక్తి చైతన్యవంతమౌతుంది. ఏకాగ్రత ధ్యానంగా పరిణామం చెంది అంతర్గత శక్తిని సమాయత్త పరుస్తుంది. ధ్యానం అంతరంగిక శక్తిని సరైన కార్యానికై, సరైన విధానంలో ప్రభావవంతంగా వినియోగించుకునే విధానానికి రూపకల్పన చేస్తుంది. బాధ్యతాయుత ప్రవర్తన అలవడుతుంది.

ఇలా స్టీఫన్ కొవీ చెప్పిన ఏడు ప్రభావవంతమైన ఏడు అలవాట్లను రామాయణంలో దర్శిస్తే అత్యంత స్పష్టంగా ప్రతిబింబించే పాత్ర హనుమంతుని పాత్రగా చెప్పవచ్చు.

బుద్ధిర్బలం యశో ధైర్యం
నిర్భయత్వమరోగతా,
అజాడ్యం వాక్పటుత్వం చ
హనుమత్స్మరణాద్భవేత్!

ఎలా హనుమంతుని పాత్రలో ప్రతిభావంతమైన ఆ ఏడు అలవాట్లు ప్రతిబింబిస్తున్నాయి? పైన పేర్కొన్న ఏడు అలవాట్లను హనుమంతుని జీవన ప్రస్థానంలో ఎదుగుదల, అభివృద్ధి, అభ్యుదయం, వికసన, విస్తరణ, వ్యాప్తం, సమగ్ర విజయం అనే విభాగాలుగా చూడవచ్చు. పైన చెప్పుకున్న అలవాట్లను ఒక్కొక్కటిగా విశ్లేషణ చేసుకుంటే...

ముందుగా పరాధీనత నుండి స్వీయ అవగాహన వరకు.. బాల్యంలో హనుమంతుడు తన శక్తి సామర్థ్యాలను మరచిపోయాడు లేదా గుర్తించలేకపోయాడు. అలాగే సముద్ర లంఘనానికి ముందు ఒక్కొక్క వానరవీరుడు తానెంత దూరం లంఘించలనని చెపుతున్నప్పుడు దూరంగా ఒక చెట్టుక్రింద కూర్చుండిపోయాడు. ఆ సమయంలో జాంబవంతుడు ఇచ్చిన ప్రేరణతో తన శక్తి సామర్థ్యాలు ఎలాంటివో, ఎంతటివో గుర్తించి వినియోగించుకున్నాడు. అప్పటి వరకు పరాధీనతను ఆశ్రయించిన హనుమ స్వీయ అవగాహనతో కార్యరంగంలోకి దూకాడు.. అసాధ్యమైన కార్యాన్ని సుసాధ్యం చేయగలిగాడు.

దీనికి హనుమకు సమర్థుడైన గురువు లేదా మెంటార్ జాంబవంతుని రూపంలో మార్గదర్శనం చేయగా అంతర్గత శక్తిని జాగృతం చేసుకొని, కలిగిన పరిణతి ఆధారంగా కార్యసాధకుడయ్యాడు. పరాధీనతలో నేర్చుకున్న సమయంలోనే స్వయం శక్తిని సమకూర్చుకోవాలి. నేర్చుకునే ప్రతి అంశమూ నూతనత్వానికి మార్గదర్శన చేసేట్టుగా ఉండాలి. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తించాలి. గురువు లేదా మెంటార్ మార్గాన్ని చూపిస్తాడే కాని నడవాల్సింది మాత్రం శిష్యుడే. జాంబవంతుడు ప్రేరణను ఇచ్చినా కార్యాన్ని సాకారం చేసింది మాత్రం హనుమంతుడే.

**1. Be Proactive** (క్రియా సంసిద్ధత).. ఒకసారి కార్యరంగంలోకి దూకాక హనుమంతుడు ఎప్పుడూ ఆదేశాల కోసం ఎదురు చూడలేదు. శ్రీరాముని మొదటి కలయికలో కావచ్చు, లంకలో సీతాన్వేషణ సమయంలో కావచ్చు.. సీతాదేవికి నమ్మకం కలిగించే విషయంలో కావచ్చు, అశోకవన విధ్వంసంలో కావచ్చు. రావణుని సభను పరిశీలించిన సమయంలో కావచ్చు. సీతను తేవడం తప్పని నిర్ద్వంద్వంగా రావణుని సభలో రావణునితో చెప్పడంలో కావచ్చు.. లంకాదహన సమయంలో కావచ్చు.. ఎవరి ఆదేశాలకై ఎదురు చూడలేదు.. ప్రతి నిర్ణయాన్ని పరిస్థితులకు అనుగుణంగా స్వయంగా తీసుకున్నాడు.. క్రియా సన్నద్ధుడై సాగిపోయాడు.

**2. Begin with the End in Mind** (అంతిమ ఫలితం ధ్యాసతో ఆరంభించడం).. సీతాన్వేషణకై బయలుదేరిన సమయంలో హనుమంతుడి లక్ష్యం ఒక్కటే.. సీతను కనుగొని రాముడు అప్పగించిన రామకార్యాన్ని విజయవంతంగా ముగించడం. ఆత్మవిశ్వాసంతో, సాధించగలననే నమ్మకంతో.. అవరోధాలు, ప్ర-

లోభాలు ఎన్ని ఎదురైనా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాడు... లక్ష్యాన్ని సాధించాడు. అతని అన్ని చర్యలు, ఆలోచనలు అంతిమ ఫలితానికే అనుసంధానమై ఉన్నాయి. ధర్మరక్షణ, సీతా పరిరక్షణ అనే అంతిమ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి నిర్ణయం తీసుకున్నాడు.

3. Put First Things First (ప్రాధాన్యతా క్రమాన్ని గుర్తించి ముందు విషయాలు ముందుగా పెట్టుకోవడం).. లంకలో సీతాదేవిని చూడడం, అవకాశం ఉంటే ఆమెను రాముని సన్నిధానానికి చేర్చడం, రావణుడి సైనిక వ్యూహాలను అవగాహన చేసుకోవడం, అవకాశం మేరకు రాక్షసుల మధ్య స్పర్ధలు పెట్టడం.. రావణుడి బలాబలాలను అంచనా వేయడం.. ఇవి హనుమ ప్రాధాన్యతాంశాలు. వాటి క్రమంలో ఏది ముందుగా నిర్వహించాలో అలాగే ఏర్పరుచుకొని వ్యూహం ప్రకారం నడుచుకున్నాడు. అయితే సీతను చూసిన వెంటనే ఆమెను తీసుకొని రావడం అతని లక్ష్యం అయితే కావచ్చేమో కాని ప్రాధాన్యత కాని కాదు.. కాని ఆమె వచ్చేందుకు ఇష్టపడితే తీసుకు వెళ్ళడమూ హనుమ ప్రాధాన్యతలో భాగమే. సాధ్యాసాధ్యాలను అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ముందుకు సాగాడు.

4. Think Win-Win (గెలుపు / గెలుపు ఆలోచన).. హనుమంతుని ప్రతి చర్యలోనూ ఉభయులకూ లాభం కలగాలనే భావన కనిపిస్తుంది. సుగ్రీవునితో శ్రీరాముని మైత్రిలో ఇరువురి ప్రయోజనాలు సిద్ధించే విధానాన్ని చూపాడు. చివర వరకూ శ్రీరామునికి మేలు జరిగేందుకు విభీషణునికి శరణాగతిని ప్రసాదించడంలోనూ, ధర్మానికి మేలు జరిగేందుకు గాను కృషిచేసాడే కాని వ్యక్తిగత ప్రయోజనాలకై పాటుపడలేదు.. యశస్సునూ కాంక్షించలేదు.

5. Seek First to Understand (ముందు అర్థం చేసుకోండి, తరువాత అర్థం కండి).. అశోకవనంలో సీతాదేవిని చూడగానే సంభాషించే ప్రయత్నం చేయలేదు. ముందు ఆమె ఉన్న పరిస్థితిని అంచనా వేసాడు. ఆమె మనోభావాలను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాడు. తదుపరి ఆమె నమ్మకాన్ని సాధించే వ్యూహం రచించుకొని దానిని అనుసరించాడు.. అలాగే విభీషణుని కూడా ముందుగా పరిశీలించడం కూడా కనిపిస్తుంది. ఇది సహానుభూతి, అవగాహనతో స్పందించిన హనుమ తత్త్వం.

6. Synergize (సమ్మిళిత శక్తి).. హనుమంతుడు శ్రీరాముని కార్య సాధనలో ఎంతగా శ్రమించినా దాని ఫలితాన్ని బృందానికి అన్వయించాడే కాని ఒంటరిగా ఆస్వాదించాలని ఏ నాడూ భావించలేదు. వ్యష్టి కన్నా సమష్టియే ఉత్తమమని భావించిన హనుమ సమష్టిలో తానూ భాగస్వామిగానే చూసాడు. అతను.. సుగ్రీవుడు, జాంబవంతుడు, అంగదుడు, రాముడు, లక్ష్మణుడు, వానర సేన... ఇలా అందరితో కలిసి పనిచేసాడు. ఇది పరస్పరాధీనతకు ప్రతీకగా నిలుస్తుంది.

7. Sharpen the Saw (ఱంపానికి పదును పెట్టుకోవడం).. హనుమంతుడు నిరంతర సాధకుడు. బ్రహ్మచర్యం, విద్య, వినయం, భక్తి (సర్వసమర్పణా భావన), శారీరక శక్తిని పెంచుకోవడం, మానసిక ఏకాగ్రత... ఇవన్నీ అతనిలోని "ఱంపానికి పదును పెట్టుకోవడం" అనే అలవాటును ప్రతిబింబిస్తాయి.

హనుమంతునిలో ఏ ఏడు అలవాట్లను సంక్షిప్తంగా చూస్తే...

1. క్రియా సంసిద్ధత –పరిస్థితులను నిందించకుండా ధర్మానుసారం చర్య..
2. అంతం ధ్యాసతో ఆరంభం – ధర్మమే అంతిమ లక్ష్యం.
3. ముందు విషయాలు ముందు –వ్యక్తిగత సుఖం కంటే కర్తవ్యం.
4. గెలుపు/గెలుపు – సుగ్రీవ, విభీషణులతో పరస్పర ప్రయోజన సంబంధాలు.
5. ముందు అర్థం చేసుకోండి – సభలో అందరి అభిప్రాయాలు వినడం.

6. సమ్మిళిత శక్తి –వానరులు, రాక్షసులలోని సత్స్వభావులను కూడగట్టడం.
7. అంపాని పదును – నిత్య ధర్మాచరణ, ఆత్మనిగ్రహం.

అలాగే ఈ ఏడు అలవాట్లను ప్రతికూల ఉదాహరణగా రావణునిలో చూడవచ్చు. పైన చెప్పబడిన అలవాట్లకు విరుద్ధంగా ప్రవర్తించడం వల్లే రావణునికి పతనం సంభవించింది, అనుకోవచ్చు. రావణుడు గొప్ప జ్ఞాని, పరాక్రమవంతుడు, శివభక్తుడు అయినప్పటికీ కొన్ని అధార్మికమైన అలవాట్ల వల్ల అతను పతనమయ్యాడని చెప్పవచ్చు. రామాయణం ఈ అలవాట్లను కేవలం బోధించడమే కాకుండా, వాటిని పాటిస్తే ఏమవుతుంది, పాటించకపోతే ఏమవుతుంది అనే రెండు పాఠాలను కూడా అందిస్తుంది.

1. క్రియా సంసిద్ధత (Be Proactive)... క్రియా సంసిద్ధత గలిగిన వ్యక్తి తన విలువల ఆధారంగా స్పందిస్తాడు. రావణుడు మాత్రం తన కోరికలు, కోపం, అహంకారానికి బానిసయ్యాడు. శూర్పణఖ అవమానం తరువాత ప్రతీకార భావంతో స్పందించాడు. సీతాపహరణం, విభీషణుని దూరం చేసుకోవడం అతని పతనానికి మార్గం చూపింది.

2. అంతం ధ్యాసతో ఆరంభం (Begin with the End in Mind).. సీతను అపహరించే సమయంలో దాని అంతిమ పరిణామాలను ఊహించలేక పోయాడు. విజ్ఞులు చెప్పినా వినలేదు. దాని సాధ్యాసాధ్యాలను ఆలోచించలేదు. తన వ్యక్తిగత కోరికకు మాత్రమే ప్రాధాన్యత నిచ్చాడు. లంకానగరం, రాక్షస జాతి, తన కుటుంబం, రాజ్యంయొక్క భవిష్యత్తు.. వీటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకొని ఉంటే ఫలితం వేరొక విధంగా ఉండేది.

3. ముందు విషయాలు ముందు (Put First Things First).. రాజధర్మం, ప్రజాక్షేమం, రాజ్య భద్రత కంటే తన అహంకారానికి ప్రాధాన్యత నిచ్చాడు.ఒక రాజుగా చేయాల్సిన ముఖ్యమైన పనుల కంటే వ్యక్తిగత మోహమే ఉన్నతంగా భావించాడు.

4. గెలుపు/గెలుపు ఆలోచన (Think Win-Win).. అతని దృష్టి "నేను గెలవాలి, ఎదుటివాడు ఓడిపోవాలి" అనే గెలుపు/ఓటమి అనే ధోరణిలో సాగిందే కాని సీతను తిరిగి అప్పగించి శాంతిని సాధించే అవకాశం ఉన్నా అంగీకరించలేదు.

5. ముందు అర్థం చేసుకోండి, తరువాత అర్థం కండి (Seek First to Understand).. విభీషణుడు, మండోదరి, కుంభకర్ణుడు మంత్రులు ఇచ్చిన సలహాలను పట్టించుకోలేదు. వారి మాటలు విన్నా దానిని కార్యరూపంలోకి తేవాలనే విజ్ఞత అతనిలో కొఱవడింది.

6. సమ్మిళిత శక్తి (Synergize)... మంచి సలహాదారులు ఉన్నప్పటికీ వారి ప్రతిభను వినియోగించుకో లేకపోయాడు. భిన్నాభిప్రాయాలను అంగీకరించకుండా, తన మాటే తుది నిర్ణయం అన్న ధోరణి చూపాడు. దానితో బృందంగా సాధించాల్సిన విజయాన్ని వ్యష్టిగా ప్రయత్నించి అపజయం పాలయ్యాడు.

7. అంపానికి పదును (Sharpen the Saw) విద్య, తపస్సు సంపాదించినప్పటికీ రాక్షస స్వభావ పరిధులను దాటలేకపోయాడు. ధార్మిక ఆలోచనలు కలిగిన వ్యక్తియే అయినా ఆ మార్గంలో ప్రవర్తించాలని గాని ఆ ఆలోనలకు పదును పెట్టుకొని ఉన్నతీకరించాలని గాని భావించలేదు. ఆత్మపరిశీలన, వినయం, నైతిక వికాసం ఆగిపోయాయి. జ్ఞానం పెరిగింది కానీ జ్ఞానానికి అవసరమైన సంయమనత కొరవడింది. రావణుడు తపస్సు చేశాడు. ఉదాత్తమైన లక్ష్యాలను పెట్టుకున్నాడు. లంకను శక్తివంతమైన రాజ్యంగా నిర్మించాడు. కానీ తరువాత అహంకారం ఆ అలవాట్లను దెబ్బతీసింది. రావణునిలో జ్ఞానం స్వభావంగా పరివర్తన చెందకపోవడమే అతని అపజయానికి కారణమయింది..

వ్యక్తి జీవన ప్రస్థానం స్వీయ అవగాహనతో ప్రారంభమై "క్రియా సంసిద్ధత, లక్ష్యనిర్దేశన,

(50 వ పేజీ చూడండి)

# తూర్పు గోదావరి జిల్లా__ చారిత్రిక నేపథ్యం



14.వ శ. చివరి భాగంలో కాటయ వేమారెడ్డి పెద్దాపురం లోని కిమ్మూరు, (కోండ్రు కోట) బెండపూడి దుర్గాన్ని , రాజమహేంద్ర వర దుర్గాన్ని ,కొప్పుల రాజ్యాన్ని జయించి , సింహాచలం వరకు వ్యాపించాడు . కొప్పుల రాజ్య వంశీయులు , హైహయ వంశీ యులు కాటయ వేమారెడ్డికి సామంతులుగా ఉన్నారు. కుమార గిరి రెడ్డి అనంతరం కాటయ వేమారెడ్డి రాజమహేంద్ర వరాన్ని స్వతంత్రంగా పరిపాలించాడు . ఇతని తరువాత అన్నదేవ చోళుడు రాజమహేంద్ర వరం రాజ్యంలో కొంత భాగాన్ని ఆక్రమించి కొద్ది కాలం రాజ్య పాలన చేసాడు .

రెడ్డి రాజుల కాలంలో విద్యాధికారి , కవి అయిన శ్రీ నాధుడు రాజమహేంద్ర వరానికి వచ్చాడు. రాజమహేంద్ర వరంలో ఉన్న మార్కండేశ్వరుని వర్ణించాడు, అలాగే గ్రామ దేవత అయిన ముకురమ్మను కూడా వర్ణించాడు . ఆ ముకురమ్మ నేడు కోర్లమ్మ అను పేరుతో పిలవ బడుతోంది . ఆ కోర్లమ్మ పేరుతో కోర్లమ్మ పేట కూడా ఉంది. 16.వ.శ. రెడ్డి రాజులు భద్రాచలం ప్రాంతాన్ని పరిపాలించి , కొన్ని దుర్గాలను ఏర్పాటు చేసారు . రేకపల్లె, వడ్డి గూడెం , నాళ్ళ పల్లి, దేవర పల్లి ప్రాంతాలలో రెడ్డి రాజుల దుర్గాలు ఉన్నాయి .

15. వ.శ. అర్ధ భాగంలో కపిలేశ్వర గజపతుల అధీనంలో రాజమహేంద్ర వరం ఉంది .

16.వ.శ. కృష్ణ దేవరాయులు గజపతులను జయించి, ఒరిస్సావరకు రాజ్యాన్ని విస్తరింప చేసాడు . ఆ సమయంలో తూర్పుగోదావరి జిల్లా విజయనగర రాజుల అధీనంలో ఉంది . 1658- 1687 ప్రాంతంలో తూర్పు గోదావరి జిల్లా గోల్కొండ నవాబుల పాలనలోకి వచ్చింది. ఈ సమయంలోనే గోపన్న భద్రాచలంలో రామాలయాన్ని నిర్మించాడు . రాజమహేంద్ర వరం రుస్తుంఖాన్ అధీనంలో ఉంది . ఇతడు ఫౌజ దారులలో ప్రముఖుడు .

17.వ. శ.లో మొగలాయిల అధీనంలోకి తూర్పుగోదావరి జిల్లా వచ్చింది . నైజాం నవాబు వారసుల మధ్య వచ్చిన యుద్ధం వలన ఇంగ్లీషు వారికి , ఫ్రెంచి వారికి మధ్య చందుర్తి దగ్గర యుద్ధం జరిగింది . ఈ యుద్ధంలో ఇంగ్లీషు వారు విజయం సాధించారు . తరువాత ఫ్రెంచివారు రాజమహేంద్ర వరానికి వచ్చారు . ఇక్కడనుంచి తరిమివేయగా ఫ్రెంచివారు మచిలీపట్టణం చేరుకున్నారు . ఇంగ్లీషు వారు తూర్పు గోదావరి జిల్లాను నైజాం నవాబుకి కౌలుకి ఇచ్చారు. 1769లో కౌలు సమయం పూర్తి అయ్యాక తూర్పుగోదావరిజిల్లా ఇంగ్లీషు వారి అధీనంలోకి వచ్చింది .తూర్పు గోదావరి జిల్లాను రాజమండ్రి, కాకినాడ డివిజన్ గా విభజించి కలక్టర్ల అధీనం లోకి తీసుకు వచ్చారు . 1628లో డచ్చివారు కాకినాడలోని జగన్నాధపురంలో ఫ్యాక్టరీలను స్థాపించారు .ఇక్కడ టంకశాలను కూడా నిర్మించారు . 1824 లో చేసుకున్న ఒప్పందం ప్రకారం డచ్చివారి ఫ్యాక్టరీలన్ని ఇంగ్లీషు వారి వశమయ్యాయి. కాకినాడకు కొద్ది దూరంలో ఉన్న కోరంగి గ్రామంలో నౌకలు నిర్మించే వారు. ఇక్కడ సముద్రం దూరంగా వెళ్ళిపోవడంతో ఇక్కడ నౌకా నిర్మాణం ఆగిపోయింది . తరువాత తాళ్ళ రేవు నౌకా నిర్మాణ కేంద్రం అయింది . ఇంజరంలో తూర్పు ఇండియా కంపెనీ వారు బట్టల మిల్లు ఉండేది .

1752 లో ఢిల్లీ పాదుషాలదగ్గర నుండి ఫ్రెంచి వారు యానాం స్వాధీనం పరచుకున్నారు . ఆ నాటి నుండి నేటి వరకు యానం ఫ్రెంచి వారి అధీనంలోనే ఉంది. యానం దగ్గర ఉన్న కోరంగి గ్రామంలో 1751 లో ఒక బట్టల మిల్లు స్థాపించారు . 1854లో ఒక ఫ్రెంచి ఇంజనీరు నీల పల్లిలో బియ్యం మిల్లు స్థాపించాడు . ఇక్కడ తయ్యారయిన బియ్యం విదేశాలకు ఎగుమతి చేసే వారు .

ఇక్కడనుంచి తూర్పు గోదావరిజిల్లాలో స్వాతంత్ర ఉద్యమం ప్రారంభమయింది . తూర్పు గోదావరి జిల్లాలో స్వాతంత్రోద్యమం అనే అంశాన్ని మరొక సారి పరిశీలిద్దాం.

సమాప్తం.

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ముడుంబై వేంకటాచార్యులు

సరస్వతీ దేవికి స్వామి వారు ఇచ్చిన మాట ప్రకారం స్వామి వారు వైకుంఠం నుండి మానవరూపంలో భూమి పై కి వచ్చి శేషాచలము లేదా వేంకటాచలము పై స్వామి పుష్కరిణి తీరమున నున్న చింత చెట్టు క్రింద నున్న పుట్టలో ప్రవేశించారు.భూమాత ఆయనకు ఏ లోటు రాకుండా సమస్త సదుపాయములు ఏర్పాటు చేస్తోంది.

ఈసమయంలో భూ మండలాన్ని నాగ కన్య గర్భము నుండి పుట్టి న చోళరాజు చక్కని పరిపాలన అందిస్తున్నాడు.వీరి పరిపాలన కాలంలో గోవులు అత్యధిక పాలు ఇవ్వసాగాయి. వీరి పాలన లో స్త్రీ లు అంతా పాతివ్రత్య ధర్మాన్ని అనుసరిస్తూ ఉన్నారు . .పురుషులు ఏకపత్నీ వ్రతమును అనుసరిస్తూ ఉండేవారు. పిల్లలు వారి తల్లి తండ్రులకు, బంధువులకు పెద్దలకు విధేయులుగా కొనసాగుతూఉండేవారు .

లక్ష్మీదేవి శరీరం మాత్రం *"కరవీర పురం" చేరి నా ఆమె మనస్సు స్వామి చుట్టూ తిరుగుతూ నే ఉంది . తన వెనుకే భూమి పైకి వచ్చిన స్వామి వార్కి పాలు ఏర్పాటు చేయాలని బ్రహ్మ ను శివుని పిలిచి స్వామి వారి కి పాలు అందించాలన్న విషయం చప్పి బ్రహ్మ ను ఆవు గా శివుని దూడగా మార్చి తాను గొల్ల పడుచు గా మారి చోళరాజు చెంతకు వెళ్ళి ఈ ఆవు అత్యధిక పాలు ఇచ్చే మేలు జాతి ఆవు అని చెప్పి రాజుకు ఆవును దూడను అమ్మగా రాజు కొని వాటిని మిగిలిన ఆవుల మందులతో మేతకు వేంకటాచలం పంపారు . అవి అక్కడ కు చేరి స్వామి వారి చెంతకు వెళ్ళి ఆవు పాలు అందించడం ప్రారంభించింది. ఎక్కవ పాలు ఇస్తుందని కొన్న ఆవు అసలు పాలు ఇవ్వడం లేదని ఆవు లను మేపే గొల్ల వానిని ముందు మందలించి తదుపరి దండించగా గొల్లవాడు అన్ని ఆవు లలో ఈఆవును జాగర్తగా పరిశీలించాలని ఆ ఆవు మెడకు తోపాటు దాని కాలికి తాడు తో బంధించి ఈఆవు వెనుక గొల్లవాడు దానికి కనిపించకుండా దాని వెనుకే నడుస్తున్నాడు.ఆ ఆవు కుంటు కుంటూ స్వామి ఉన్న పుట్ట చెంతకు వచ్చి పాలు అందిస్తూ ఉండగా గొల్లవాడు అది చూసి కోపంతో గొడ్డలి తో కొట్టే ప్రయత్నం చేస్తే స్వామి తనుకు పాలు ఇచ్చే ఆవుకు ప్రమాదం జరగరాదని భావించి ఆ ఆవుకు దెబ్బ తగలకుండా తనకు తగిలేటట్లు స్వామి చేసుకున్నారు. గొడ్డలి దెబ్బకు స్వామి వారి తల పగిలి ఆ ప్రాంతం అంతా రక్త ప్రవాహం తో రక్త మయంగా మారిపోయింది. .గొల్లవాడు ఆ రక్తప్రవాహం చూసి గుండె ఆగి మరణించాడు.స్వామికి పాలు ఇచ్చే ఆవు వేంకటాచలం నుండి క్రిందికి వచ్చి ఒంటరిగా రాజు చెంతకు వెళ్ళి నేలపై పడి అటు ఇటూ దొర్లుతూ ఏడుస్తుంటే,రాజు తన బిడ్డ కోసం ఆవు ఏడుస్తోందని భావించి ఆవు ను తోలుకు వెళ్ళి ఆవుల మందలో కలపమని ఒక గొల్ల వానికి పురమాయించగా అతడు వేంకటాచలం లో చింత చెట్టు పరిసరాలు అంతా రక్తం తో నిండి ఉండటం, ఆవులను మేపే గొల్ల వాడు చనిపోయి ఉండటం చూసి అతడు కంగారు పడుతూ పరుగు పరుగున రాజు చెంతకు వెళ్ళి విషయం వివరించగా రాజు వేంకటాచలం చేరి చింత చెట్టు చెంతకు చేరి ఆ ప్రాంతం అంతానేల కనిపించని వి ధంగా రక్తం తో నిండి ఉంది . అక్కడ పుట్టలో నున్న వేంకటేశ్వర స్వామి వారు. రక్తం కారుతున్న తల పట్టుకొని బయటకు వచ్చి రాజు తో నీదగ్గర పనిచేసే వ్యక్తి నన్ను గొడ్డలితో నీ కారణంగా కొట్టి నందున "పిశాచ రూపం గా మారి బ్రతకమని "శ్రీ నివాసుడు శపించగా రాజు దుఃఖిస్తూ. క్షమించమని వేడుకున్నాడు . అయినా నా శాపానికి తిరుగు లేదు అనుభవించ వలసిందే

అన్నారు.అంతేకాదు ఈ కలి-యుగాంతం వరకూ నీకు దుఃఖం తప్పదు భవిష్యత్తులో ఆకాశరాజు కుమార్తె పద్మావ-తిని నాకు ఇస్తూ చేసే కన్యా దాన సమయములో. ఆకాశ-రాజు వర దక్షణగా రత్న వజ్ర ఖచితమగు నూర్ల కొలది బరువు గల "కిరీటము" నాకు ఇస్తారు.అది ప్రతీ శుక్ర వారము సాయం కాల సమయంలో ఆ కిరీటము నేను ధరిస్తాను. ఆసమయం లో నాకళ్ళ లో నీరు నిండి ఉంటుంది.ఆసమయం లో" ఆరు ఘడియల కాలం" నీవు సుఖింతువు.అని రాజుతో స్వామి చెప్పడం జరిగింది.

శ్రీ నివాసుడు చింత చెట్టు క్రింద పుట్టలో ఉండగా బృహస్పతి మేడి చెట్టు పాలతో జిల్లేడు ప్రత్తి-ని కలిపి ఆగాయ మునకు రాస్తే తగ్గిపోతుందని తెలియజేయ-గా అయన చెప్పి నట్లు స్వామి ముందు వాడు తున్నారు.

లియుగ ప్రత్యక్ష దైవంగా చెప్పబ-డే శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహత్యమును బ్రహ్మా ది దేవతలు కూడా తెలుసుకోలేరు. ప్రస్తతం శ్రీ నివాసుడు శ్రీ వరాహ నరసింహ స్వామి వారు నివసి-స్తున్న స్థూలం లోనే ఉంటున్నా-రు . శ్రీ వరాహనరసింహ స్వామి .వారి ప్రాంగణంలో నే వేంకటేశ్వ-రస్వామి చింత చెట్టు క్రింద నున్న పుట్టలో ఉన్నారు. శ్రీవరహనరసింహ స్వామి తాను ఉన్న ప్రాంతమంతా అడవి పందులు తిరుగుతూ ఉన్న కారణంంగా వరాహస్వామి వాటిని వేటాడే నెపంతో బయటకు రాగా ఆసమయంలో శ్రీ నివాసుడు తన తలకు తగిలిన గాయానికి మందు కొరకు ఔషధ మొక్కలు వెదకు చున్న సమయంలో అడవి పందుల శబ్దాలు విని వెంటనే శ్రీ నివాసుడు వెనుతిరిగి చింత చెట్టు క్రింద నున్న పుట్టలోకి చేరినాడు .ఆసమయంలో మా-నవరూపం లో నున్న శ్రీ వేంకటే-శ్వర స్వామిని వరాహస్వామి చూ-సివారిని పిలిచి మీరు వైకుంఠం వదిలి రావడానికి కారణం మేమి అని అడుగగా భృగుమ-హర్షి" పాలకడలి " (శ్రీ మన్నారాయణుని ఋషులు, దేవతలు, నారదుడు సైతం "పా-లకడలి "యందే దర్శించాలి. కేవలం మోక్షం కోరుకున్న వారికి మాత్రమే శ్రీ వైకుంఠం చేరే అర్హత ఉంటుంది.మిగిలిన వారికి లేదు .) చెంతకు రావడం , తనని తన్నడం, లక్ష్మీదేవి కోపించి కొ-ల్హాపురం వెళ్ళిన కారణంగా తాను ఆమె వెనుకనే వచ్చి ఇక్కడ కు చేరానని తెలియజేశారు . వారు ఇరువురూ మాట్లాడు తూ ఉంటే దేవతలంతా ఆకాశం పైన ఉండి ఆశ్చర్యంగా చూస్తూ ఒక్క శ్రీ మన్నారాయణుడు మానవ స్వ-రూపం(వేంకటేశ్వరుడు )గా దేవతా స్వరూపం (వర నరసింహ స్వామి )గా ఎలా మాట్లాడు తున్నారో అంటూ ఆశ్చర్య పోతు-న్నారు ఆసమయంలో వేంకటే-శ్వర స్వామి ఈ కొండమీద మీరు నాకు ఉండటానికి స్థలము ఇస్తే కలియుగాంతం వరకూ ఇక్కడే ఉండాలని అనుకుంటున్నా అనగా వరాహ నరసింహ స్వామి నాకు అద్దె ఇస్తే తప్పనిసరిగా స్థలం ఇస్తానన్నారు. (దేవతలంతా ఇది కలియుగ మహత్యం అనుకున్నారుట) దానికి శ్రీ నివాసుడు నన్ను దర్శించుట-కు వచ్చే భక్తులు ముందు గా నీ-దర్శనము చేసు కున్న తరువాత నన్ను దర్శనం చేసుకోవాలి అప్పుడే వారికి కోరుకున్న కోర్కెలు అన్నీ నెరవేరుతాయి. అంతేకాదు ప్రతినిత్యం నాకన్నా ముందుగా పాలతో అభిషేకం , ఆరాధన మరియు నైవేద్యము మీకు సమర్పించడం జరుగు-తుందని తెలియజేయగా వరాహ నరసింహ స్వామి సంతోషం తో " నూరు అడుగుల భూమి "శ్రీ నివాసునికి కేటాయించుట జరిగింది . అంతేకాదు శ్రీ నివా-సునకు సకల ఉపచారములు చేయుటకు మరియు వంట చేసి పెట్టుటకు "వకు ళమాలిని" నిఏ-ర్పాటు చేయడం జరిగింది శ్రీ-నివాసుని వంటకు సంబంధిం-చిన అన్ని సరుకులతోపాటు శ్యామాకబియ్యం , తేనె వగైరాలు వకుళమాలిక ద్వారా వరాహ నరసింహ స్వామి శ్రీ నివాసునకు అందించుట జరిగింది.వకుళ-మాలిక శ్రీ నివాసుని చెంతకు వచ్చి వారి సకల సేవలతో పాటు స్వామి వారి కి తగిలిన దెబ్బకు ముందు రాస్తూ తానే స్వయంగా అన్నం వండి పెడుతూ

కన్న కొడుకు కన్నా ఎక్కువ ప్రేమతో సేవలు చేస్తోంది."వకుళమాలిక "గత జన్మలో "యశోదమ్మ". కృష్ణుడు దేవకీదేవి అష్టమ గర్భంలో పుట్టి కంసుని కారణంగా ఎవరికి తెలియకుండా ఆ రాత్రికి రాత్రే నందుడి భార్య యశోదమ్మ ఒడిలో ఆమె కు కూడా తెలియకుండా వసుదేవుని ద్వారా చేరి అక్కడే పెరిగి కంసుని చంపి అసలు తల్లి తండ్రులైన దేవకీ వసుదేవుల చెంత కు చేరి అక్కడే ఉండం జరిగింది. తదుపరి ఒక నాడు యశోదమ్మ శ్రీ కృష్ణుని తో నీ కళ్యాణం చూడాలని నాకు చాలా కోరికగా ఉంది .నా కోరిక తీర్చమని కృష్ణుని ప్రార్థించగా ఈజన్మలో కాదు వచ్చే కలియుగం లో నీ కోర్కె తీర్చగల నని మాట ఇవ్వడం జరిగింది.ఇప్పుడు యశోదమ్మ "వకుళమాలిని"" గా అవతరించింది.గతంలో యశోదమ్మ గా శ్రీ కృష్ణుని పట్ల ఎంత ప్రేమాభిమానలను చూపేదో అంతకన్నా ఎక్కువ గా శ్రీ శ్రీనివాసుని చూస్తోంది. వరాహ నరసింహ స్వామి దయవల్ల శ్రీ నివాసునకు ఉండటానికి స్థలము ,ఆహారపదార్థముల తో పాటు సకల సదుపాయములు చూచుటకు వకుళమాలిక ను ఏర్పాటు చేయగా లక్ష్మీదేవి తాను స్వామి కి కనిపించ కుండా వారు-ఉన్నచోట వారికి సదుపాయాల విషయంలో ఏ లోటు రాకుండా స్వామి వారి అందాన్ని పెంచే విధంగా ఉండే బంగారు జరీగల వస్త్రములు, వివిధ రకాల బంగారు ఆభరణాలు స్వామి వారి కి ధరింప జేయమని వకుళ మాలినికి అందించుట జరిగింది .ఒక నాడు వకుళమాలిని తో వేటకు వెళ్ళాలని ఉంది అనగానే ఆమె వస్త్రాభరణాలు అన్నీ స్వామి కి అందించి ఆభరణాలు అందంగా ధరించుకున్నారోలేదో చూసి వేటకు జాగర్తగా వెళ్ళి రమ్మనమని పంపింది. శ్రీనివాసుడు బయటకు రాగానే వరుణుని అశ్వరూపంలో స్వామి వారు వేటుకు వెళ్ళడానికి విష్వక్సేన ఆళ్వార్లు సిద్ధం చేసి ఉంచారు . .శ్రీనివాసులు అశ్వం పై వేటుకు బయలు దేరితే ఆయన వెనుక కనిపించకుండా విష్వక్సేనుడు సహకారిగా అశ్వం పై బయలు దేరారు.వేగంగా పరుగులు పెడుతున్న గుర్రంపై స్వారీ చేస్తూ కొండ దిగి ప్రయాణిస్తూ అనేక రకాల మృగము లను దర్శిస్తున్నా రు అందులో సింహాలు, పులులు ,ఏనుగులు ,అడవి దున్న లు మొదలైన అనేక రకముల అడివి జంతువులను చూశారు.అందు ఒక మదించిన ఏనుగు భయంకరంగా అరుస్తూ అడవి జంతువులను భయపెడుతూ పరుగులు తీయిస్తుంటే శ్రీ నివాసుడు అది చూసి దాని వల్ల ఇతరులకు ఎటువంటి నష్టం కలుగకుండా అదుపు చేయాలని వెంబడిస్తూ గుర్రాన్ని పరుగులు పెట్టిస్తుంటే ఎవరో వీరుడు ధనుర్బాణాలు తో తన్ని తరుముతున్నట్లు భావించి ఆ ఏనుగు పరుగులు పెడుతూ తనకు దగ్గర లో నున్న జనార్ధన స్వామి ఆలయం చెంతకు చేరి సాష్టాంగ నమస్కారము చేసి ,తన తొండము పైకి ఎత్తి గర్జించగా ఒక పెళ్ళికాని రాజకుమార్తె ఆ ఏనుగు కంట బడింది.ఈమె ఆకాశరాజు కుమార్తె . కలియుగంలో విక్రమార్క మహా రాజుల పాలనా శకం పూర్తి అయిన తరువాత చంద్ర వంశం రాజు సువీరుడు అతని కుమారుడు సుధర్మడు పరిపాలించారు ఇతనికి ఇద్దరు కుమారులు వారిలో పెద్దవాడు ఆకాశరాజు, రెండవ వారు తొండమానుడు. ఆకాశరాజు "తొండ దేశాధిపతి ""గా భూమండలం అంతటి నీ పాలిస్తున్నాడు. ఇతనికి చాలా కాలం సంతానం లేక దుఃఖిస్తూ తన బాధ అంతా తన గురువుగారి కి చెప్పుకో గా నీవు యజ్ఞం చేస్తే తప్పనిసరిగా పుత్రసంతానం కలుగు నని తెలియజేయగా యజ్ఞం కొరకు బంగారు నాగళ్ళతో భూమిని దున్నుతూ ఉండగా ఆకాశరాజు కు వేయి దళములు-గల పద్మం కనిపించింది . ఆ పద్మము నుండి లభించిన కన్నియయే" పద్మావతి."ఈమెను నీ కుమార్తెగా పెంచి పెద్దచేస్తే నీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని ఆకాశవాణి తెలియజేయగా సంతోషం తో ఆబాలికను తన భార్య కు అప్పగించాడు.సంతోషం తో యజ్ఞం పూర్తి అయిన తరువాత ఆకాశరాజు భార్య గర్భం ధరించి "వసుదానుడను "పుత్రుని కన్న తరువాత అంతా పద్మావ-

తి లభించిన వేళావిశేషం వల్ల ఆకాశరాజుకు కుమారుడు లభించాడని అంతా రాజు ను కీర్తించ సాగారు. ఆ మాటలకు రాజు ఆనందంతో బ్రాహ్మణు లకు, పేదలకు అ నేక దానధర్మా-లు చేశారు.పద్మావతి కి యుక్త వయస్సు వచ్చింది.ఒకనాడు ఆమె చెలికత్తెలతో కలసి పుష్ప వనమునకు చేరారు.ఆసమయం లో ఆవనం చెంత కు నారదుడు వృద్ధ బ్రాహ్మణ రూపంలో అక్కడ కనిపించగా ఆయనకు పద్మావతి చెలికత్తెలు నమస్కరించి మా పద్మావతి జాతకం చెప్పమని వారిని కోరగా వృద్ధ బ్రాహ్మణ రూపకంలో నున్న నారదుడు పద్మావతి చేయిచూసి ఆనందంతో ఈమెకు సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడే ఏదో రూపం లో ఈమె కు భర్త కాగలడని ఇది సత్యమని తెలియ జేసి అక్కడ నుండి వెళ్ళి పోయాడు.కొంత సేపటికి మదించిన ఏనుగు అటువైపు రావడంతో పద్మావతి తన పరివారం భయంతో ఒక చెట్టు చాటు న దాగి చూస్తూ ఉండగా ఆ వెనుక గుర్రం మీద శ్రీ నివాసుడు ఆ ఏనుగును తరుము తూరాగా ఆ ఏనుగు భయపడి అడివిలో కి పారి పోయింది. దాంతో శ్రీనివాసుడు గుర్రం మీద అక్కడే ఉండి పద్మావతి వైపు అలాగే చూస్తూ ఉన్నాడు. పద్మావతి పరిచారికలు శ్రీ నివాసుని చూసి ఎవరు మీరు? మీ కు ఇక్కడ ఏమి పని ? అంటూ అనేక విధాలుగా ప్ర-శ్నించగా శ్రీ నివాసుడు మీ "రాజ-పుత్రికతో మాట్లాడాలి "అని గుర్రం దిగి ఇంత వరకూ తనని గుర్రం మోసింది అన్న అభిమానం తో ఒళ్ళు అంతా రాస్తూ మరొక ప్రక్క పద్మావతి చర్యలు గమనిస్తున్నా-డు. ఆమె తన పరిచారిక లతో ఆయన ఎవరో వివరాలు తెలుసు కోమని పంపింది.వారు శ్రీ నివాసుని ప్రశ్నించగా మాది యదువంశం.మా తల్లి తండ్రులు దేవకీ ,వసుదేవులు.వారు నాకు పెట్టిన పేరు శ్రీ కృష్ణుడు. నా తల్లి నన్ను ఎనిమిదవ సంతానంగా కన్నది . నా సోదరుడు బలరా-ముడు పాండవులు నా బంధువులు.అని తెలియజేసి యువరాణి తో మీ వివరాలు కూడా తెలియజేయమని కోరగా పద్మావతి శ్రీ నివాసుని రూపం చూసి ఓ కోయరాజా అంటూ మాది చంద్ర వంశం నేను ఆకాశ-రాజు పుత్రికను నన్ను పద్మావతి అంటారు.మాది అత్రి గోత్రం.నా విషయాలు అన్నీ చెప్పాను ఇక్కడ నుండి తక్షణం వెళ్ళి పోండి అంది . శ్రీ నివాసుడు పద్మావతి తో నిన్ను నా సొంతం చేసుకోవా-లని ఉంది అనడంతో పద్మావతి కోపంతో కన్నులు ఎర్రగా చేసి ఓ కోయిరాజా నా తండ్రి కి నీ విషయం తెలిసిందంటే తప్పని సరిగా శిక్షిస్తాడు తక్షణం వెళ్ళి పోమంది.శ్రీనివాసుడు పద్మావతి తో నిన్ను పొందితే గాని వెళ్ళనం-టూ గుర్రాన్ని ముందుకు నడపగా పద్మావతి కోపంతో ఇక్కడ నుండి వెళతావా ఈ రాయి పుచ్చు కుని కొట్టమంటావా అంటూబెది-రించ సాగింది . రాయి ఆమె చేతి నుండి మాత్రం కదల లేదు ఆమె చెలికత్తెలు మాత్రం రాళ్ళు తీసి విసరగా గుర్రం నేలపై పడింది.వారందరూ వారి రాజ్య-మునకు వెళ్ళి పోగా శ్రీ నివాసుడు వేంకటాచలము చేరి వకుళమా-లిని చెంతకు వెళ్ళి తాను ఏదో తెలియని చాలా బాధలో ఉన్నట్లు పడుకుని ఉన్నాడు. వకుళమాలిని నాయనా కృష్ణా లే భోజనం చేయాలి అంటే శ్రీ నివాసుడు మాట్లాడలేదు లేవలేదు.దాంతో వకుళమాలిని నాయనా గోవిందా నీ కోసమని పాయసం కూడా చేశా అన్నా లేవలేదు. అప్పుడు వకుళమా-లిక నీ బాధ ఏమిటో నాకు చెప్పు నాయనా నీ మన-స్సులో ఏముందో తెలియ జేయి అనగా స్వామి జరిగిన విషయం తెలియజేసి నేను ఆకాశరాజు కుమార్తె పద్మావతి ని ఇష్టపడు తున్నానని తెలియజేశారు.

నాయనా నీవు ఆకాశరాజు కుమార్తె పద్మావతిని చూసి ఇష్టప-డ్డానని అంటున్నావు.ఆమె ఎవరు ? ఆమె చరిత్ర ఏమిటో వివరించ మని "వకుళమాలిక" స్వామి ని ప్రార్థించగా శ్రీ నివాసుడు పద్మా-వతి గతజన్మ వృత్తాంతమును వకుళమాలిక తో చెప్పసాగాడు . కుశధ్వజుడు అనే తపో సంప-న్ననకు వేదాధ్యయనమే తపస్సు గా కొనసాగుతూ ఉండుట వలన ఒక కుమార్తె లభించగా ఆమె కు వేదవతి అని పేరుపెట్టినారు.

ఈమె కు యుక్త వయస్సు వచ్చిన తరువాత కుశధ్వజుడు తన కుమార్తె తో నేను వేదాధ్యయనము చేస్తూ ఉండగా అయోనిజగా వేదమాత గా నీవు నాకు లభించినావు.గాన నిన్ను ఆ శ్రీ మన్నా రాయణునకు ఇచ్చి వివాహం చేయాలని భావించాను. ఆయన నాకు అల్లుడు కావాలని ఆశ. నాకోరిక నెరవేర్చుమని తన కుమార్తె ను కోరగా వేదవతి తన అంగీకారాన్ని తెలియజేసింది.. దేవ,గంధర్వ,యక్ష,నాగ జాతి వరులు అంతా విడి విడిగా వచ్చి వివాహం చేసుకుంటానని కుశధ్వజుని అడిగారు గాని ఆయన అంగీకరించ లేదు. కుశద్వజుడు. తన కుమార్తె తో నీవు నారాయణుడికే చెందిన దానవు. నీవు ఆయన్నే భర్తగా పొందాలి. అని

తరచూ వేదవతి కి చెబుతూ ఉండేవారు . ఒక రాక్షసుడు కుశద్వజుని చంపి వేసి నాడు.తండ్రి సంకల్పాన్ని నెరవేర్చలని తాను కూడా తపస్సు ప్రారంభించింది.

.వేదవతి తపస్సు కొనసాగుతూ ఉండగా రావణుడు పుష్పక విమానం పై ప్రయాణిస్తూ తపస్సు చేస్తూ ఉన్న వేదవతి. ని చూసి ఆమె చెంతకు వెళ్ళి నీవు మంచి అందగత్తె వి.ఈఅందం అంతా నీ శరీరం లో యవ్వనం ఉన్నంత వరకే ...నీకీ వయస్సు లో తపస్సు ఎందులకు హాయిగా వివాహం చేసుకోవచ్చుగా ... నీ లాంటి అందగత్తెను వివాహం చేసుకోవడానికి నేను సిద్ధం నేను లంకా రా-



జ్యానికి అధిపతి ని రావణుడను .అన్నాడు. వేదవతి,రావణునితో నీవు పులస్త్య మహర్షి వంశస్తుడవు అనే విషయం నాకు తెలుసు నేను నా తండ్రి కి ఇచ్చిన మాట ప్రకారం శ్రీ మన్నా రాయణుని వివాహం చేసుకోవాలని ఈ తపస్సు ప్రారంభించాను. నా తపస్సు కు విఘ్నం కలిగించక వెళ్ళిపొమ్మంది.రావణుడు ... శ్రీ మన్నా రాయణుడా.... నిన్నా...పెళ్ళాడతాడా...అంటూ పకపకా నవ్వుతూ ఆమె పయిట చెంగు పట్టు కోబోయాడు. ఆమె తప్పించు కోగా జుట్టు రావణుని చేతికి చిక్కింది. వేదవతి ఆ జుట్టును తన చేతితో నరికి తొలగించి నీ వల్ల నేను నా పవిత్రత పోగొట్టుకున్నాను . నీ దృష్టిలో స్త్రీని ఒక అబల గా ఆట వస్తువు గా భావించావు. ఆస్త్రీయే నీ మరణానికి కారణం అవుతుందని గతంలో పార్వతిదేవి రావణుని శపించింది.నేను మరణించి అయోనిజగామళ్ళీ అవతరించి నీ మరణానికి నేనే కారణం అవుతానని వేదవతి శ పించి హోమాగ్ని లో దూకి శరీరాన్ని విడిచింది.

ఆకాలంలో ఈభూమి పై రావణాసురుని దుర్మార్గపు చేష్టలు మితిమీరిన కారణంగా కొంత కాలానికి అయోధ్యా నగరంలో దశరథ మహారాజు, కౌశల్య దంపతులకు నేను శ్రీ రామచంద్రుని గా అవతరించాను.సీలతమ్మ మిథిలా నగరాన్ని పరిపాలించే జనక మహా రాజు కుమార్తె.గా అవతరించింది సీతమ్మ కొరకు శివధనస్సు ఎత్తి విరిచి నేను వివాహం చేసుకున్నాను. మాఅన్న తమ్ములలో పెద్దవాడిని నేనే గాన నా తండ్రి నాకు యువ రాజుగా పట్టాభిషేకం చేయాలని భావించారు.ఆసమయం లో మా పినతల్లి కైకమ్మ నన్ను 14 సం.రం.అడవిలో గడపాలని,తన కుమారుడైన భరతుడు రాజ్యాన్ని పరి పాలించాలని ఇది దశరధుని అభి మతమని నా తండ్రి దశరధుని ఎదురుగా కైకమ్మ నా తో ఇది నీ తండ్రి మాట అని తెలియజేసింది.సంతోషం తో నా తల్లితండ్రులకు నమస్కరించి నేను,సీత మరియు లక్ష్మణుడు నా తో కూడా వస్తానంటే కలసి అడివికి వెళ్ళడం జరిగింది .

(ఇంకా ఉంది)

# శ్రీ ఆంజనేయం

## ధారావాహిక



డా॥కె.రామానందం

లంకలో పవనసుతుడు సీతాన్వేషణలో భాగంగా రాజ భవనాలన్నింటిని తిరిగి సీతమ్మవారిని కనుగొనుటకు తనవంతు ప్రయత్నించాడు. అమ్మవారిని కానలేక, నిరాశతో ఇతర ప్రదేశములలో ఆతృతతో తిరిగాడు. ఆయనకు సీత కానరాలేదు. విసిగి వేసారి అశోకవనం చేరి అచ్చటి శింశుపా వృక్షం పైకి సూక్ష్మ రూపంలో వెళ్లి అక్కడి నుంచి జానకమ్మను చూచుటకు అన్ని దిశలా పరికించగా అచ్చటి అశోక వృక్ష నీడలో విచారగ్రస్త వదనముతో కూర్చుని ఉన్నది. ఆమె ముందు రావణుడు, రాక్షస స్త్రీలు వచ్చి వేధించడం మొదలుపెట్టారు. ఆ సన్నివేశాన్ని హనుమ తిలకించాడు. సీతమ్మవారు ఏ విధమైన జంకు లేకుండా వారికి తగిన సమాధానాన్ని ధైర్యంగా ఇచ్చింది. ఆమెకు తెలుసు తన ప్రభువు శ్రీరామచంద్రుడు తనని రావణుని చెరనుంచి రక్షిస్తాడని ధీమాగా ఉంది.

సీతమ్మవారు ఏకాంతంగా ఉన్న సమయాన వాయునందనుడు వినయ విధేయతలతో పలకరించాడు. క్రిందకి దిగి భక్తితో ప్రణమిల్లి, శ్రీరాముడు తనకు గుర్తుగా ఇవ్వమన్న అంగులీయమును ఆమెకు ఇచ్చాడు. ఉంగరాన్ని చూసిన సీతమ్మ అది శ్రీరామచంద్రుడిదేనని గుర్తుపట్టింది. సీతమ్మ వారికి తన నిజ స్వరూపాన్ని ప్రదర్శిస్తాడు. ఆమెకు తనపై నమ్మకం కలగడానికి గాను



పంచముఖ ఆంజనేయ విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. పంచముఖ అవతారంలో హనుమ, వానర, నరసింహ, గరుత్మంత, హైగ్రీవ, సూకర ముఖాలతో దర్శనం ఇస్తాడు. ఈ రూపం సర్వశత్రువినాశకరం. అప్పుడు సీతాదేవి తన శిరోరత్నాన్ని ఇస్తూ "అనంత బ్రహ్మకల్పాల వరకు భూమ్మీద వర్ధిల్లమని" దీవించింది. హనుమ తన వీపు మీద కూర్చోబెట్టి, సముద్రాన్ని దాటి రాముని చెంతకు చేర్చుతానన్నాడు. ఆమె అలా రావడం భావ్యం కాదన్నది. తిరుగు ప్రయాణంలో లంకానగర రాజసౌధాలను తగల బెట్టి, రాక్షసులను నుజ్జు నుజ్జు చేసి, తాను రామబంటునని ప్రకటించి, రావణ సభలో రావణుని ముందు తన శౌర్య ప్రతాపాలు ప్రదర్శిస్తాడు. రాజకీయ చతురతతో శత్రువు బలాన్ని అంచనా వేస్తాడు. విజయంతో తిరిగి వచ్చిన హనుమ, రాముని కలిసి, 'సీతామాతను చూసాను' అని విన్నవించి అతని ప్రేమాభిమానాన్ని చూరగొంటాడు. మారుతిని శ్రీరామచంద్రుడు కౌగిలించుకొని హృదయానికి హత్తుకుని ప్రశంసిస్తాడు.

సకల దేవతలలో శ్రీరాములు ఎంతో శ్రేష్ఠుడు రామాయణంలో సుందరకాండ అంత ఉత్తమం. వాల్మీకి మహర్షి తన తపఃశక్తినంతా సుందరకాండ రచనలో ధార పోశాడు. అందుకే సుంద-

రాకాండ పారాయణం, సకలార్థ ప్రధాయిని. సుందరకాండను పారాయణం చేయడం ద్వారా సాధకుడు సకల కామ్యాలనూ సాధించుకోవచ్చు. హనుమకు తన తల్లి అంజనాదేవి 'సుందరా! రా నాయనా' అని సంబోధించింది. అందుచేత వ్రాయబోయే కాండకు సుందరకాండ అని పేరు పెట్టారు. వాల్మీకి సుందరకాండకు ప్రధాన దేవత శ్రీ హనుమంతులవారు సుందరుడు, శ్రీరామచంద్రుడు సుందరుడు, సీతమ్మ బహుసుందరి. ఆ తల్లి నివసించబోయే అశోకవనం సుందరమైనది. ఆ కావ్య రచన ఎంతో సుందరం. ఆ కాండలో సుందరం కానిది ఏదీ లేదు. అంతా సుందరం. బ్రహ్మదేవుని అనుగ్రహం వలన వాల్మీకి మహర్షి ఆ తల్లీ బిడ్డల సంభాషణ అంతా దివ్యచక్షువతో విని ఆనందంతో తాను రచించబోయే కాండకు సుందరకాండ అని పేరు పెట్టి రచన సాగించుకుపోయారు. లౌకిక జీవనానికి కావలసిన ప్రయోజనాలన్నీ సుందరకాండ పారాయణం వల్ల సాధించుకోవచ్చు. సమస్త దేవతల ఉపాసించిన ఫలితం లభిస్తుందని స్మృతులలో చెప్పబడింది.

యుద్ధకాండలో హనుమద్విజృభించెనని వాల్మీకాదులు అద్భుతంగా వర్ణించారు. శివప్రసాదమైన త్రిశూలాన్ని కుంభకర్ణుడు రామాదులపై ప్రయోగించగా, దానిని మధ్యలోనే అడ్డుకొని అవలీలగా విరిచి విసిరిపా-




రేశాడు. ఇంద్రజిత్తు మాయా యుద్ధ ప్రభావానికి వానర సైన్యం, వానర ప్రముఖులు, లక్ష్మణుడు మ ర్ఛపోతారు. జాంబవంతుని సలహాపై హనుమంతుడు సంజీవిని పర్వతం తెచ్చి స్పృహ తప్పిన వారికి, విగత జీవులకు స్పృహ తెప్పిస్తాడు. సీతాశోక వినాశన కారకుడయ్యాడు. అందుకే వాయుపుత్రుడిని 'శ్రీరామ హృదయానందం' అని అన్నారు. తన సోదరుని పునర్జీవింప చేయడానికి సంతోషం వ్యక్తపరచి శ్రీరాముడు హనుమంతున్ని చిరంజీవిగా ఆశీర్వదించాడు. ఒక మంత్రిగా, సేనానాయకునిగా, సలహాదారునిగా, ఒక దౌత్యవేత్తగా, కార్యకుశలుడిగా, సత్యశీలిగా, కర్తవ్య నిష్టునిగా మహా బలవంతునిగా హనుమంతుని ఎన్నో రూపాలు చూస్తాం.

తన స్వామి శ్రీరాములవారి ఆయుర్వృద్ధి కోసం శరీరం నిండా సింధూరాన్ని పూసుకుని వచ్చాడు. శ్రీరాముల వారు ఈ దృశ్యాన్ని చూసి ప్రసన్నుడై మంగళవారం రోజున హనుమంతునికి ఎవరైతే సింధూరం, తైలాన్ని ధరింప చేస్తారో వారికి అనుకున్న కోరికలు తీరుతాయని సెలవిచ్చాడు. కాబట్టి ఆంజనేయుడు శనివారం నాడు ఉదయించినందున శనివారానికి, మంగళవారం సింధూరం ధరించినందున మంగళవారానికి విశిష్టత ఏర్పడింది. పసుపు శుభానికి చిహ్నం అయినట్లే సింధూరం జ్ఞానానికి చిహ్నం.

రాముడు పరమాత్మకు, సీతమ్మ జీవాత్మకు, రావణుడు ప్రాపంచిక బంధానికి, హనుమంతుడు గురు స్థానానికి చిహ్నాలు అంటుంది ` ఆధ్యాత్మిక రామాయణం. ఈ పాంచ భౌతికమైన ప్రాపంచిక బంధం కోరికలనే బాహువులతో జీవాత్మలైన మానవులను పరమాత్మ అయిన భగవంతునికి దూరం చేస్తుంది. అప్పుడు గురు స్థానంలో ఉండే జ్ఞాన జ్యోతి స్వరూపం ప్రాపంచిక బంధాలను

దహింపజేసి జీవాత్మను పరమాత్మ దగ్గరకు చేరుస్తుంది. అదే ఆధ్యాత్మిక రామాయణ సారం.

మధ్వాచార్యుల వారి వైష్ణవ సంప్రదాయంలో వాయు పుత్రునిగా హనుమంతుడికి అత్యున్నత స్థానం ఉంది. మహావిష్ణువుకు సహాయపడటం కోసం వాయుదేవుడు మూడు అవతారాలు పొందాడట. మొదటి అవతారంలో హనుమంతుడిగా పుట్టి రామవతారానికి సహాయం చేశాడు. రెండవ అవతారంలో భీముడై శ్రీకృష్ణ అవతారానికి సహాయపడ్డాడు. ఇక మరో అవతారం జ్ఞానావతారం. మధ్వాచార్యునిగా జన్మించి వేదాంత సూత్రాలపై ప్రచారంలో ఉన్న అసత్యభాష్యాలకు తెరదించి నారాయణ స్వరూపమైన వేద వ్యాసునికి సహాయం చేశాడు.

కాశీ క్షేత్ర నివాసి తులసీదాసు రామానుగ్రహాన్ని, మారుతి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందిన మహా భక్తుడు. ఆయన వద్ద ఎన్నో మహిమలు ఉన్నట్లు ప్రజలు చెప్పుకునే వారు. ఈ విషయం ఆనాటి పాలకులకు తెలిసి తులసీదాసుని పిలిపించి మహిమలు చూపమన్నారు. విలువైన కానుకలు ఇస్తానన్నాడు. అయితే ఆ లీలలు అన్ని తన ప్రభువు రామచంద్రునికే అని సవినయంగా చెప్పాడు. అందుకు అక్బర్ ఆగ్రహించి తులసీదాసుని కొరడాలతో కొట్టమన్నాడు. తులసీదాసు రాముని స్మరణ చేయగా భటులు కొరడాలు లేచినట్లే లేచి




అలాగే ఉండిపోయాయి. అసంఖ్యకమైన కోతులు దర్బారు లోకి వచ్చి బెదిరించ సాగాయి. అక్బర్ తన తప్పిదాన్ని మన్నించమని వేడుకోగా కోతులు అంతర్ధానమైపోయాయి. ఈ సంఘటన చూసిన తులసీదాసు భక్తి ప్రవత్తులతో ఆంజనేయ స్వామిని ప్రార్థించాడు. అదే హనుమాన్ చాలీసా అయింది. నలభై దోహాలలో తులసీదాస్ హనుమ గుణగానాన్ని మనసుకు హత్తుకునేలా చేశాడు. హనుమాన్ చాలీసా రోజుకు 11 సార్లు చొప్పున 40 రోజులు దీక్షగా చదువుతారు. అలా పారాయణం చేసిన వారి సంకటాలను తొలగించి శుభాలను చేకూర్చుతాడు.

హనుమజ్జయంతి నాడు ఒంటిపొద్దు భోజనం చేయాలి. షోడశోపచారలతో అష్టోత్తర శతనామాలతో, సహస్రనామాలతో పూజించాలి. మల్లెలు, పారిజాతాలను, తమలపాకులను పూజకు వినియోగించాలి. ఆవునేతి దీపాలు వెలిగించాలి. అప్పాలను నైవేద్యంగా పెట్టాలి అరటి పళ్ళు తమలపాకులు వంటి ఇతర ద్రవ్యాలను కూడా నివేదన చేయాలి. సుందరకాండ పారాయణం, చాలీసా పారాయణాలు శక్తి కొలది చేయాలి. ప్రసాదంతో సహా పళ్ళను తాంబూలమియ్యాలి. తెలుగు నాట ఆలయాల్లో త్రిరాత్రీ, పాంచ రాత్రీ దీక్షతో హనుమజ్జయంతి వేడుకలను నిర్వహిస్తారు. ఈ వేడుకలు వైశాఖ వేసంగిలో వైభవంగా జరుగుతాయి. సువర్చలా సహిత ఆంజనేయ స్వామికి సకల వేడుకలతో, కళ్యాణాలతో హనుమజ్జయంతి వేడుకలు దివ్యంగా ముగుస్తాయి.

శ్రీరామ దూతం శిరసా నమామి

- జై ఆంజనేయం

(సశేషం)

# జర్నలిస్టుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం -ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు - -మంత్రిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.

గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంత్రి శ్రీధర్ బాబు ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి "టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీ" ని అందజేసింది.

ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సంక్షేమ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.

దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, ముఖ్యమంత్రితో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కుంచెం శ్రీనివాస్, వి. రవికుమార్, పర్కాల సమ్మయ్య గౌడ్, చొల్లేటి బ్రహ్మచారి, ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్"
## -జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా

కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు




జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదే-

విధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యం-లో వివిధ సమస్యలను పరిష్క-రించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదే-విధంగా వివిధ రాష్ట్రాలలో అనే-కమంది రిటైర్డ్, సీనియర్ జర్న-లిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రా-లలో ఈ స్కీం అమలుకావడం-లేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రా-లలో జర్నలిస్టులపై జరుగుతు-న్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేం-దుకు పార్లమెంట్ లో "జర్నలి-స్టుల రక్షణ చట్టం" తీసుకురా-వాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా-లకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవి-ధంగా పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్ర-భుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తం-గా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభు-త్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పా-ర్లమెంట్" కార్యక్రమంలో రా-ష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదే-విధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలి-స్ట్స(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పా-ర్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రా-లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఫెడరే-షన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారావు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైద-రాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికు-మార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీన-ర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

---

## స్వీయ అవగాహన నుండి సమగ్ర విజయం వరకు (38 వ పేజీ తరువాయి)

సహానుభూతి, సమ్మిళిత శక్తి, నిరంతర ఆత్మవికాసం" అనే సోపానాలను అధిరోహిస్తూ సమగ్ర విజయంతో సమగ్రమౌతుంది. హనుమంతుని జీవితం ఈ వికాస పరిణామ క్రమానికి ప్రతీకగా నిలిస్తే, రావణుని జీవితం దానికి విలోమ క్రమంలో సాగి మానవ వికాసానికి ప్రతిబంధంగా కనిపిస్తుంది. హనుమంతుని పాత్ర ద్వారా శక్తిసామర్థ్యాలు ధర్మానికి సేవ చేస్తే అభ్యుదయాన్ని ప్రసాదిస్తుందని బోధించగా, రావణుని పాత్ర శక్తిసామ-ర్థ్యాలు అహంకారానికి సేవ చేస్తే వినాశనానికి దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.


హనుమంతుడు, రావణుడు ఈ రెండు పాత్రలను కొవీ చెప్పిన ప్రభావవంతమైన అలవాట్ల నేపథ్యం-లో చూస్తే.. ప్రతిభ, జ్ఞానం, శక్తి ఉండటం సరిపోదు; వాటిని నియంత్రించే వినయం, ధర్మం, ఆత్మపరిశీలన కూడా ఉండాలి అప్పుడే ఆ అలవాట్లు వికసనకు దోహదపడతాయి. నాయకత్వంలో స్వభావం, ప్రతిభ, నిబ-ద్ధత, నిలకడ ముఖ్యమే అయినా వాటికన్నా అవి ఎందుకు ముఖ్యమో గ్రహించడమే విజయానికి మార్గం చూపుతుందనేది అవగాహన చేసుకోవాలి. జాంబవంతుని గురుత్వం, హనుమంతుని వికసిత చైతన్యం, రావణుని అనియంత్రిత ప్రతిభాపాటవాలు సమష్టిగా పనిచేసి ఉంటే.. ఉత్తమోత్తమ మానవ వికాస సం-స్కృతికి దర్పణంగా నిలిచేయి.



# వింబుల్డన్ విజేతలు



RNI No. TELTEL/2011/39497 JULY 2026 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication: 1st July Date of Posting: 8th July




Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Printography, 5-4-114, Ranigunj, Secunderabad-500001